ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

573564

అక్టోబర్ 19, 2008

కథా నిలయం
శ్రీకాకుళం



వింత వేడుకలు

హ్యాపీబర్త్‌డే

(2008 అక్టోబర్-19నుంచి 2008 అక్టోబర్-25 వరకు)

జె. మహతి
5సం॥, అక్టోబర్-21
సమత-జయరాం
ఆర్టీసీ క్రాస్‌రోడ్డు-హైదరాబాద్

టి. మధుకర్‌రెడ్డి
అక్టోబర్-19
శ్రీదేవి-అయ్యప్పరెడ్డి

డి. తేజస్వి
అక్టోబర్-21
వేణు-శకుంతల
కత్తవపాడు-ప॥గో॥

ఎన్. నరేష్
4సం॥, అక్టోబర్-2004
రాజమ్మ-రాజా
గాలివేడు-కడప

కె. హేమచందర్
5సం॥, అక్టోబర్-20
లక్ష్మి-సతీష్
నల్లగొండ

ఉదయ్‌బాల
4సం॥, అక్టోబర్-24
సరస్వతి-శ్రీహరి
కొల్లాపూర్-మ॥నగర్

జి. సాయిశ్రీహర్ష
5సం॥, అక్టోబర్-2003
సమత-రంగారావు
ఖమ్మం

బి. రంజిత్
అక్టోబర్-19
కవిత-ప్రభాకర్‌రెడ్డి
నిడమనూర్-నల్లగొండ

ఎం.శ్రీకర్
అక్టోబర్-20
ప్రతిమరెడ్డి-సతీష్‌చంద్ర
హైదర్‌గూడ-హైదరాబాద్

బి. నిఖిత
అక్టోబర్-2007
గోవిందమ్మ-యాకయ్య
ఖమ్మం

కె. శ్రీపద్మ
7సం॥, అక్టోబర్-2001
శిరీష-సాంబశివరావు
హనుమాన్‌జంక్షన్-కృష్ణా

కె. సింధు
1సం॥, అక్టోబర్-2007
ధనలక్ష్మి-గణేష్‌గౌడ్
దేవలమ్మనాగారం-నల్లగొండ

సిహెచ్. మాధవీలత
9సం॥, అక్టోబర్-1999
కృష్ణవేణి-త్రినాథరావు
అరసవిల్లి-శ్రీకాకుళం

రూహి అఫ్రిన్
అక్టోబర్
షాహనాజ్-చంద్‌బాషా
నెల్లూరు

ఎస్. పావని
అక్టోబర్
విజయలక్ష్మి-సత్యనారాయణ
అరసవిల్లి-శ్రీకాకుళం

బి. రణదీప్‌కుమార్
సెప్టెంబర్-30
రాజేశ్వరి-దస్తగిరిరెడ్డి
నాగరాజుపేట-కడప

సుజిత్‌బాబు
అక్టోబర్-21
మణెమ్మ
నెల్లూరు

ఎం. చందన
6సం॥, అక్టోబర్-20
విజయలక్ష్మి-సతీష్
శ్రీరాంనగర్-ఖమ్మం

జి. వెంకటరామన్
8సం॥,అక్టోబర్-2000
రజిత-మోహన్‌రావు
వైరా-ఖమ్మం

జీవావరణ వ్యవస్థను కాపాడుకుందాం

బలహీనత : పర్యావరణంపై ప్రజలకు అవగాహన కల్పించినా, వారిని సంఘటితం చేయలేకపోవడం

నచ్చిన వ్యక్తులు : నెల్సన్ మండేలా, చేగువేరా, హెడ్‌వర్డ్ హైయమ్స్, మార్కివిజ్ గార్షియా

నచ్చని అంశం : జీవావరణాన్ని కాపాడుకోలేకపోవడం

మరచిపోలేనేది : తండ్రి మరణం

రచనలు : ఆరు నాటకాలు, రెండు కథా సంపుటాలు, ఒక కవితా సంపుటి, రెండు నవలలు, రెండు అనువాద గ్రంథాలు, అనేక వ్యాసాలు

పర్యటించిన దేశాలు : అమెరికా, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, ఇజ్రాయిల్

చైనా మాదిరిగా భవిష్యత్‌లో జరగబోయే పరిణామాలను ముందుగా ఊహించి భారతదేశ పాలకులు సిద్ధం కావడం లేదు. అనాలోచితంగా అభివృద్ధి పేరుతో పారిశ్రామికీకరణ చేసి జీవావరణ వ్యవస్థను నాశనం చేస్తున్నారు. ప్రపంచీకరణ, సరళీకరణ ఆర్థిక విధానాల కారణంగా పర్యావరణానికి పెనుముప్పు జరుగుతోంది. ప్రత్యేక ఆర్థిక మండళ్లు, ప్రాజెక్టులు పర్యావరణంపై తీవ్ర ప్రభావాన్ని కల్గిస్తున్నాయి. పరిశ్రమలను నెలకొల్పే ప్రాంతాల ఎంపిక, పరిశ్రమలపై నియంత్రణ ఉండటం లేదు. దీనికి అసలు కారణం పర్యావరణం పట్ల శ్రద్ధ కాని, అవగాహన కాని లేకపోవడమే. ఇతర దేశాల్లో పాలకులు పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తుంటే, మన దేశంలో పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలు పోరాడాల్సిన దుస్థితి ఉంది. పర్యావరణం అనేది అభివృద్ధికి వ్యతిరేకమనే రీతిలో పాలకులు వ్యవహరిస్తున్నారు. కాని పర్యావరణం అభివృద్ధికి దోహదం చేస్తుందని అవగాహన చేసుకోవడంలోనే లోపం ఉంది. సమాజంలోని సహజ వనరుల సంరక్షణే పర్యావరణంగా ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. పర్యావరణాన్ని కాపాడుకోవడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు ఆస్కారం ఉంటుంది. అభివృద్ధికి పర్యావరణం వ్యతిరేకం కాదని ముఖ్యంగా మధ్య తరగతి విద్యావంతులు భావించాలి.

మన అతిథి

పేరు : తల్లావఝ్ఝల పతంజలి శాస్త్రి

స్వస్థలం : రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా

పుట్టిన తేది : 14-5-1945

తల్లిదండ్రులు : మహాలక్ష్మి, కృత్తివాసతీర్థులు

విద్య : ఎంఎ (చరిత్ర, పురావస్తు శాస్త్రం) ఎస్వీ యూనివర్శిటీ, తిరుపతి, పిహెచ్‌డి (పురావస్తు శాస్త్రం) దక్కన్ కళాశాల, పూణె

వృత్తి : చరిత్ర అధ్యాపకుడు, ఎస్‌బికెఆర్ కళాశాల, అమలాపురం (విఆర్‌ఎస్), 1988 నుంచి పర్యావరణ కార్యకర్త

అభిరుచులు : కథలు, నాటకాలు రాయడం, చదవడం, ఆదివాసుల సంస్కృతి, సాంప్రదాయాలపై అధ్యయనం, సంగీతం వినడం

బలం : ఆశావహ దృక్పథం, జీవితం పట్ల గాఢమైన రుచి

ఈ సంచికలో....

టపా	...	2
కథ	...	6
ఆరోగ్యం	...	8
సలహాలు	...	9
సినిమా	...	10
రుచి	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14

ఇంకా...



చూద్దామా ... 3
గ్లాస్గో విశేషాలు

సమ్‌థింగ్ స్పెషల్ ...17
బామ్మ... టెన్త్ పాస్

మంచి పుస్తకం	...	18
మనసా... తెలుసా	...	21
లాహిరిలో	...	22
కొత్త పుస్తకాలు	...	24

విజ్ఞాన వీచిక ... 20
చంద్రయాన్ ముందూ, వెనుకా...





అణువిద్యుత్ విశ్లేషణ బావుంది

అక్టోబర్ తొలి ఆదివారం స్నేహ సంచికలో 'అట్టమీది కథ'గా అణువిద్యుత్‌కు సంబంధించి అనుకూల అంశాలను, ప్రతికూల అంశాలను వివరంగా విశ్లేషించారు. కేవలం పది ప్రశ్నల సమాచారంతోనే ఆస్తమా నిర్ధారణ చేసుకోవచ్చునని ఆరోగ్యం ద్వారా గ్రహించాము. విజ్ఞానవీచిక ద్వారా వైరస్ బ్యాటరీ ఉపయోగం గురించి అవగాహన కలిగించారు. 'పుర్రెకోబుద్ధి జిహ్వకోరుచి' అన్నట్టు గానే ఇసుక హోటల్ వైనం కించిత్ అబ్బురపరిచింది. ఈ సారి చూద్దామాలో విభిన్న రీతిలో ఫాల్ కిర్క్‌వీల్ బహుగమ్మత్తుగా ఉంది. అంజన అందించిన "కోడికూర" బావుంది. అనేక వారాలుగా మమ్మలరించిన 'అమెరికన్ దేగ' తెలుగుసేత ముక్తవరం పార్థసారథిగారికి ధన్యవాదాలు. తమకొచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోమని సూచిస్తున్న మన అతిథి డాక్టర్ టి. సుందరరామన్ గారికి కృతజ్ఞతలు.

నేమాన సుభాష్ చంద్రబోస్, శ్రీకాకుళం.

అనేక విషయాలు తెలుసుకున్నాం

అణువు చరిత్రతో పాటు అణు విద్యుత్‌తో అపాయాలు మొదలగు అనేక అంశాలను వ్యాసం ద్వారా తెలుసుకున్నాం. భారత అణుశాస్త్ర పితామహుడు డాక్టర్ హోమీబాబా ఆధ్వర్యంలో అనేక మంది శాస్త్రజ్ఞులు కృషి చేస్తూనే ఉన్నారు. కానీ అణువిద్యుత్ కర్మాగారాల వల్ల ప్రమాదాలు తీవ్రమైనవే. చెర్నోబిల్ ప్రమాదం చిన్న విషయమేమి కాదు. అమెరికా అణు ఒప్పందం వ్యాపార లాభాపేక్ష ఆధిపత్యం కోసమే. అణు ఒప్పందం హైడ్ చట్టం వలన నష్టాలు మొదలగు అనేక అంశాలు తెలుసుకున్నాం.

టి. శ్రీరామమూర్తి, విశాఖ.

'కోడి కూర' ఆసక్తికరంగా సాగింది

అక్టోబర్ 5 స్నేహలో సామాజిక మార్పు తీసుకురావటానికి ఇప్పుడు అన్ని అవకాశాలు, సదుపాయాలు మనకు అందుబాటులో ఉన్నాయి. యువత ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలంటూ డాక్టర్ టి. సుందరరామన్ గారి అతిథి సందేశం బాగుంది. ఆధునిక ఇంజనీరింగ్ అద్భుతం ఫాల్‌కిర్క్ వీల్ అంటూ స్కాట్లాండ్ లోని అద్భుతాలను చాలా చక్కగా వర్ణించారు. హైలాండ్స్ స్కాట్ పరిశ్రమలు బంకర్ల అమ్మకం గురించి చెప్పిన తీరు బాగుంది. కోడికూర కథ ఆసక్తిని కలుగజేసింది. కొన్ని వాస్తవిక సంఘటనలను ఈ కథలో చూశాము. సమ్‌థింగ్ స్పెషల్‌లో 'పొట్టి అబ్బి పొడుగు కాళ్ల అమ్మి' చదివి ఆశ్చర్యపోయాం. 'అణువిద్యుత్ అవకాశాలు-అపాయాలు' అంటూ అట్టమీది కథ అదరగొట్టింది. స్వయం కృషితోనే అణువ్యవస్థను పెంపొందించుకోవడంలో మన శాస్త్రజ్ఞుల ప్రతిభ కనిపించింది. వివిధ రకాల విద్యుత్ అంటూ వ్యత్యాసాలు బాగున్నాయి. ప్రతి ఒక్క అంశాన్ని మాకు అర్థమైన రీతిలో చాలా స్పష్టంగా విశ్లేషణాత్మకంగా అందించిన తీరు బాగుంది. ఆరోగ్యంలో ఆస్తమా-అలర్జీ పది ప్రశ్నలు సమాధానాలతో వ్యాధిని నిర్ధారణ చేయటానికి గుర్తించడానికి వీలుగా మీరు ఇచ్చిన సూచనలు బాగున్నాయి. ఇలాంటి ప్రశ్నల సమాధానాలతో ఎటువంటి వ్యాధినైనా గుర్తించవచ్చు అంటూ డాక్టర్ వీరపనేని విష్ణురావుగారి ఆలోచన బాగుంది. వీరికి నా ప్రత్యేకమైన నమస్సులు. ఓ మంచి పుస్తకంలో తెలుగు సమాజం వెలుగు నీడలు అంటూ వి.బి.న్న అన్న అంశం మీద ఆయన చేసిన రచనలను చాలా చక్కగా ముద్రించారు. ఈ పుస్తకంలో ఎనిమిది భాగాలున్నాయి. హరిపురుషోత్తమరావు గారితో తమ అనుబంధాన్ని ఆయన పాత్రనూ ఆర్ధంగా పంచుకుంటూ ఆత్మీయులు రాసిన "హర్యానుబంధం" అనే భాగం చివర వస్తుందంటూ పుస్తక సమీక్షను తెలకపల్లి రవిగారు చాలా చక్కగా కొనసాగించారు. రవిగారికి నా హృదయపూర్వక నమస్సులు. సంపాదకులకు నా ప్రత్యేకమైన నమస్కారములు.

కర్రా వరప్రసాద్, యలమర్రు.

గ్రామీణుల కష్టాలకు ప్రతిబింబం

'అవనిపై ఆకలి... ఆపసోపాలు' కవర్ స్టోరీ ద్వారా చాలా విషయాలు తెలియచేసినందుకు ధన్యవాదాలు. అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలో 25వ ఆర్టికల్‌లో ప్రతి మనిషికి తిండి, బట్ట, గృహ వసతి కలిగించాలని పేర్కొనటం, అన్ని దేశాలు ఆ పత్రంపై సంతకం చేసినప్పటికీ ప్రజలకు తిండి, బట్ట, వసతి కల్పించడంలో వైఫల్యం చెందాయని తెలుసుకున్నాం. 'ఎర్రబడ్డ పల్లె' కథ ప్రత్యేక ఆర్థిక మండళ్లు గ్రామీణుల కష్టాలకు సమస్యలకు ప్రతిబింబం.

టి. శ్రీరామమూర్తి, గాజువాక, విశాఖ.

ఆలోచించొచ్చు

రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో విద్యుత్ కోత గురించి



ఫిర్యాదులు వస్తున్నాయి. నలభై శాతం మంది భారతీయులకు ఇప్పటికి విద్యుత్ వసతి సమకూరలేదు. అణుశక్తితో పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థకు ఇంధన కొరత లేకుండా చేయవచ్చని ప్రభుత్వం చెపుతోంది. కానీ బొగ్గుతో నడిచే విద్యుత్ కేంద్రాలు జల విద్యుత్ కేంద్రాల గురించి కూడా ఆలోచించొచ్చుకదా. మెగా సీరియల్ రసవత్తరంగా సాగి ఈ వారంతో ముగిసింది. ఎమ్ పార్థసారథిగారికి ధన్యవాదాలు. సినిమా కబుర్లలో హ్యాపీడేస్‌లో నటించిన యువ హీరో రాహుల్‌కి కంగ్రాట్స్. మనసంతా నువ్వే, నేనున్నాను వంటి విజయాలను దక్కించుకున్న వి.ఎస్ ఆదిత్య తొలిసారిగా స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం రెయిన్‌బో. హీరో రాహుల్‌కి మంచి గుర్తింపు రావాలని ఆశిస్తున్నాము. ఈ వారం బాల నేస్తాలులో గుర్రం ఎక్కడ?, కుందేలు కనిపించిందాలోని బొమ్మలను చూసి ఆనందించాము. సమ్ థింగ్ స్పెషల్‌లో పొట్టి అబ్బి పొడుగు కాళ్ల అమ్మి చాలా ఆశ్చర్యంగా ఉంది. చాలా విషయాలు తెలియజేశారు.

అనుపోజు సత్యనాగరాజు, విజయనగరం.

*

ఆహ్వానం

మీరు జోక్స్ బాగా వేస్తారా! వాటిని విన్న మీ స్నేహితులు, సహోద్యోగులు, ఇరుగుపొరుగు పడీపడీ నవ్వుతారా! మరైతే ఇంకా ఆలోచిస్తున్నారేంటండీ బాబూ. మా పాఠకులను కూడా మీ జోక్స్‌తో కడుపుబ్బా నవ్వించండి. గిలిగింతలు పెట్టండి. మీరు రుచికరమైన వంటలు, అల్పాహారాలు, పానీయాలు... చేస్తుంటారా. వెజ్, నాన్ వెజ్ కూరలు వెరైటీగా చేస్తుంటారా. వెంటనే ఓ కాగితం, పెన్నూ తీసుకోండి. మీరు మాకు పంపదలచుకున్న వంటకానికి కావాల్సిన పదార్థాలు, కొలతలు, వండే విధానం వివరంగా రాసి మాకు పంపండి. ప్రచురిస్తాం. మా చిరునామా: ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్-20.

చూద్దామా...

ఎస్. వినయకుమార్

గ్లాస్గో విశేషాలు



'పాలకూర అవసరమంటావా?' కిరాణాకొట్టు నుండి ఓ యువకుడి ప్రశ్న. 'నీవేం మాట్లాడుతావో నాకు అర్థం కాదు.' ఎడింబరో నుండి గ్లాస్గోకు బయల్దేరిన బస్సులో నా పక్క సీట్లోని మహిళ తన భర్తతో గుసగుసలు. 'ఏ... కిట్టూ కన్వేయర్ బెల్టుకు దూరంగా నిలబడు' ఎయిర్‌పోర్టులో ఓ తల్లి హెచ్చరక. 'అబ్బో ఆలస్యమైపోయింది. కార్తీక్ అప్పడే వచ్చేశాడు.' గ్లాస్గో యూనివర్సిటి ముందు బస్ దిగుతూ తన పక్కనున్న యువకుడితో ఒక యువతి హడావిడి. తెలుగునేలకు ఎక్కడో సుదూరంగా సప్తసముద్రాలకు ఆవల ఇంగ్లండుకు ఆపైన స్కాట్లండ్‌లోని గ్లాస్గో నగరంలో నాకు కర్ణపేయంగా విన్పించిన తెలుగు సంభాషణలవి. స్కాట్లండ్‌లోని అతిపెద్ద నగరం గ్లాస్గో, స్కాట్లండ్ రాజధాని ఎడింబరో (స్పెల్లింగ్ ప్రకారమైతే ఎడిన్‌బర్గ్ అని పలకాలి, కాని స్థానికులు ఎడింబరో అనే అంటారు.) కంటే పెద్దది గ్లాస్గో. ఒకనాటి పెద్ద పారిశ్రామిక కేంద్రం, వస్తూత్పత్తి పరిశ్రమలు క్రమంగా మూతబడ్డాయి. ప్రస్తుతం విశ్వవిద్యాలయాలకు, ఐటి, సర్వీస్ సెక్టార్, టూరిజంలకు కేంద్రంగా మారిన నగరం. ఈ సంచికలో ఆ నగరం గురించి చెప్తాను.

యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె)లో స్కాట్లండ్ చాలా శీతల ప్రదేశం. బహుశా ఆ కారణం చేతనో ఏమో అక్కడ దక్షిణాది భారతీయుల సంఖ్య తక్కువ. పంజాబీలు, పాకిస్తానీలు ఎక్కువ. వారి సంఖ్య ఎంత గణనీయంగా ఉంటుందంటే స్కాట్లండ్ పార్లమెంట్‌కు సంబంధించిన అధికారిక వెబ్‌సైట్‌లో ఐదారు భాషల్లో సమాచారం అందుబాటులో ఉంటుంది. అందులో ఉర్దూ, పంజాబీ కూడా ఉన్నాయి. స్కాట్లండ్ పార్లమెంట్‌లో ప్రస్తుతం ఒక ముస్లిం సభ్యుడు కూడా ఉన్నాడు. ప్రవాస పాక్తిస్తానీ అయిఉంటాడు. గ్లాస్గో మున్సిపల్ కౌన్సిల్లో ఒక ప్రవాస పాకిస్తానీ సభ్యుడు ఉన్నాడు. ఇద్దరూ స్కాట్లండ్ నేషనలిస్ట్ పార్టీ సభ్యులు, గ్లాస్గో, పాకిస్తాన్ కౌన్సిల్‌లోని పాకిస్తానీ సభ్యుడు ఇటీవల సందర్శించినప్పుడు ఒక ఎకె 47 తూపాకీ పట్టుకొన్నాడు. ఆ ఫోటో పత్రికల్లో వచ్చింది. ఆ ఫోటోను చూసి కౌన్సిల్లోని ప్రతిపక్ష సభ్యులు గొడవ చేయడంతో ప్రథమ చర్యగా నేషనలిస్ట్ పార్టీ అతన్ని పార్టీ నుండి సస్పెండ్ చేసింది. తానేదో సరదాగా తుపాకీ పట్టుకుంటే, ఆ ఫోటోను పట్టుకొని గొడవ చేయడం అన్యాయం అంటూ ప్రవాస పాకిస్తానీ లబోదిబోమంటున్నాడు. ఏకైక ముస్లిం పార్లమెంట్ సభ్యుడు కూడా అదంత సీరియస్ విషయం కాదని కౌన్సిల్ సభ్యుడికి అండగా నిల్చాడు. అయినా సస్పెన్షన్ వేటు తప్పలేదు.

క్లైయిడ్ నది ఆవల...

గ్లాస్గోనగరంలో క్లైయిడ్ అనే నది ప్రవహిస్తుంది. లోతెక్కువ. ఒకనాడు గ్లాస్గో ఆర్థిక వ్యవస్థలో అది కీలక పాత్ర వహించింది. గ్లాస్గో సముద్రపు వడ్డున ఉన్న నగరంకాదు. అయినప్పటికీ నదిని మరింత లోతు చూసి హార్బర్ ఏర్పాటుచేశారు. ఓడల నిర్మాణకర్మాగారం అక్కడ ఏర్పరచారు. వలస దేశంగా ఉన్న కాలంలో మనదేశానికి కూడా అక్కడ నిర్మించిన రెండు ఓడలను పంపారు. ఇప్పుడది మూతబడింది. నదికి అవతలివైపున ఉండే నగరం హైదరాబాదు పాత బస్తీలాంటిది. జనజీవనం నెమ్మదిగా సాగుతున్నట్లుంది. పాకిస్తానీలు, పంజాబీలు అక్కడ ఎక్కువగా నివసిస్తున్నారు. ఎంతో కాలం నుండి అక్కడ స్థిరపడిన వారు. అలిసన్ అనే వీధి అంతా పాకిస్తానీల కిరాణాకొట్లు, బట్టల షాపులు, మాంసం కొట్లు, స్వీట్ షాపులు వంటివి ఉంటాయి. ఆ వీధిలోకి వెళ్తే రోడ్లపై పిల్లల కేరింతలు, మనుషుల కేకలు విన్పిస్తుంటాయి. ఆ వీధిలోకి వెళ్తే వచ్చాంరా మన దేశానికి... అన్నట్లుంటుంది. గ్లాస్గో నగరంలో రెడీమేడ్ గుడ్డల షోరూంలు మాత్రమే కన్పిస్తాయి. బట్టల అంగళ్లు, టైలర్ షాపులు కన్పించవు. అలాగే మగవాళ్లు నిర్వహించే హెయిర్ కట్టింగ్ సెలూన్లు కూడా, అలిసన్ వీధిల్లో మాత్రమే టైలర్ షాపులు, డ్రెస్ మెటిరియల్, చీరలు అమ్మే ఒక అంగడి, మగవాళ్ల చేత మగవాళ్ల కోసం మాత్రం నడిపే మంగలి షాపు కన్పిస్తాయి. అలాగే లడ్లు, మైసూర్‌పాక్‌లు, రసగుల్ల, జిలేబి వంటి మన స్వీట్లు అమ్మే షాపులు ఆ వీధిలోనే ఉన్నాయి. నదికి ఇవతల నివసించే భారతీయులు అప్పుడప్పుడు అలిసన్ వీధికి షాపింగ్ కోసం వెళ్తుంటారు. మన వంటింటి



పరికరాలు, మన మసాలాలు, అన్నీ అక్కడ పుష్కలంగా దొరకుతాయి. పరాయి దేశంలో అంతకంటే కావల్సిందేముంది.



కెల్విన్ గ్రోవ్ మ్యూజియం

గ్లాస్గోనగరానికి తలమానికం లాంటి పర్యాటక కేంద్రం కెల్విన్ గ్రోవ్ మ్యూజియం. ప్రధానంగా ఇది చిత్రకళకు సంబంధించినదయినా ఇతర అంశాలు కూడా ఉంటాయి. ఆ మ్యూజియంలోని మొదటి హాలు భారతదేశ విశేషాలతో ఉంటుంది. శరత్ చంద్ర చటర్జీ రచనల సంకలనం పెద్ద బౌండ్ పుస్తకం మనకు అక్కడ దర్శనమిస్తుంది అలాగే భారతీయ సంప్రదాయ చిత్రకళ, ప్రముఖ గురు ద్వారాల ఫోటోలు, నటరాజ విగ్రహం, దక్షిణ భారతీయుల ఇళ్లల్లో ఉపయోగించే చెంబు, గ్లాస్గోలో స్థిరపడిన ప్రముఖ భారతీయుల, పాకిస్తానీల వివరాలు వంటివి కన్పిస్తాయి. మ్యూజియం ఎదుట మదర్ ఇండియా అనే పెద్ద రెస్టారెంట్ ఉంది. ధాబా, రాజ్‌ధాబా, మిర్చి మసాలా, అశోకా, నందో, వంటి భారతీయ పేర్లతో గణనీయమైన సంఖ్యలో రెస్టారెంట్లు గ్లాస్గో నగరంలో ఉన్నాయి. వీటిలో రోటి, చికెన్ టిక్కా, చికెన్ కబాబ్, చికెన్, మటన్‌లతో కర్రీలు, బిర్యానీలు, వంటి వాటితో పాటు యూరోపియన్ వంటకాలూ లభిస్తాయి. దక్షిణాది వారికోసం బనానాలీఫ్ (అరటి ఆకు) అనే ఒక రెస్టారెంట్ ఉంది. బనానా లీఫ్ బ్రాంచీలు అక్కడ కొన్ని సూపర్ బజారుల్లో కూడా ఉంటాయి. నాన్‌వెజ్ ఐటమ్స్‌తో పాటు ఇడ్లీ, దోసె, ఫిల్టర్ కాఫీ, టీ వంటివి ఇక్కడ లభిస్తాయి ఒక సూపర్ మార్కెట్‌లోని బనానా లీఫ్‌లో మేము ఫిల్టర్ కాఫీ తాగాం. ధర ఎంతో తెలుసుకొని మాలో మేము తర్కించుకొని, చివరికి టూ బై ఫోర్ కాఫీ అని ఆర్డర్ ఇచ్చాం ఈమాట వినగానే రెస్టారెంట్ నిర్వాహకుడు తమిళయాసలో తెలుగు మాట్లాడుతూ మీది హైదరాబాదా? అని అడిగాడు. టూ బై ఫోర్‌తో ఆనవాలు పట్టేశాడన్నమాట.

అదీ మన వంటల ప్రత్యేకత

లండన్‌లోనూ చుట్టు పక్కల శివారు పట్టణాల్లోనూ బంగ్లాదేశీ హోటళ్లుంటాయి. ముస్లింలే కాని వాళ్లతో ఉర్దూలో మాట్లాడితే చాలా ఇబ్బంది పడిపోతారు. వాళ్లు బెంగాలీ మాట్లాడగలరు తప్ప ఉర్దూ మాట్లాడలేరు. అలాంటి రెస్టారెంట్లలో ఇంగ్లీషే గతి. భారత ఉపఖండ వాసుల హోటళ్లన్నీ ఎప్పుడూ కస్టమర్లతో నిండి ఉంటాయి. మనవారి కంటే ఆంగ్లేయులే అక్కడ ఎక్కువ కన్పిస్తుంటారు. లొట్టలేస్తూ చికెన్ కబాబ్, చికెన్ టిక్కా లాగిస్తుంటారు. ఉప్పూ కారం మనకు కావాల్సింది కాస్త స్పైసీగా ఉండాలని ఆర్డర్ ఇవ్వాలి. హోటల్ వాళ్లు మనకు సరిపోయేట్లుగా తగిలిస్తారు. ఈ మధ్య ఆసియా దేశాల నుండి వలసలను నివారించడానికి యుకె వీసాల జారీని కఠినతరం చేశారు. ఆ ప్రభావం వంట వాళ్లమీద కూడా పడింది. యుకెలోని భారత ఉపఖండం వారి మాట ఎలా ఉన్నా ఆంగ్లేయులకే ఇది నచ్చలేదు. వంటవాళ్లు లేక భారతీయ రెస్టారెంట్లు మూతబడితే చికెన్ కబాబ్, చికెన్ టిక్కా వంటివి ఎవరు వండి పెడ్తారంటూ ఆందోళనకు దిగారు. అది మన వంటల ప్రత్యేకత. ఈ రెస్టారెంట్లు ముస్లింలకు భరోసా ఇవ్వడానికి సైన్ బోర్డులపై ఉర్దూలో చిన్న సైజ్ అక్షరాల్లో హలాల్ అన్న పదం రాస్తారు. గ్లాస్గోలో జపాన్, థాయిలాండ్, స్పానిష్, ఇటాలియన్ రెస్టారెంట్లు కన్పించనప్పటికీ విదేశీ రెస్టారెంట్లలో మనవే ఎక్కువ. మన తర్వాత చైనీస్ రెస్టారెంట్లు కనిపిస్తాయి. నెట్‌వర్క్ రెస్టారెంట్లు, ఫుడ్ కౌంటర్లు అయిన మ్యాక్ డువెల్స్, సబ్‌వే, పిజ్జా హట్, కెఎఫ్‌సి వంటి వాటిలో యూరోపియన్ ఫుడ్ లభిస్తుంది. ఈ రెస్టారెంట్లలోనూ, షాపింగ్ మాల్స్, సూపర్ బజారుల్లోనూ కౌంటర్ల మీద భారత ఉపఖండ యువకులు తరచుగా కన్పిస్తుంటారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోసం వెళ్లిన వారు, చదువు పూర్తయి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నవారు ఇలాంటి పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తుంటారు. గతకొంత కాలంగా ఏర్పడిన సంక్షోభం వల్ల యుకెలో ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి. లక్షలకు లక్షలుపోసి అక్కడ పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులు పూర్తి చేసి ఉద్యోగాల కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న ఆసియా దేశాల యువకుల సంఖ్య పెరిగిపోతోందని స్థానికులు చెప్పారు.

గ్లాస్గోలోనూ గురుద్వారా

గ్లాస్గో నగరంలో సిక్కులు గురుద్వారాను శాశ్వతంగా నిర్మించుకొన్నారు. దక్షిణాది భారతీయులు ఒక గుడి తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేసుకున్నారు. సౌత్ ఇండియన్స్ అసోషియేషన్ ఆఫ్ స్కాట్లాండ్ ఆధ్వర్యంలో ఇది నడుస్తుంది. ఒక పెద్ద భవనంలో ఒక హాల్‌ని అద్దెకు తీసుకున్నారు. ప్రతి ఆదివారం మధ్యాహ్నం పూజలు చేస్తారు. వరంగల్ జిల్లాకు చెందిన ప్రమోద్ ఇక్కడ ఒక పూజారి. మిగతా రోజుల్లో ఆయన టూరిజం వ్యాపారం చేస్తాడు. గుడి నిర్వహణలో తమిళులు మళయాళీల సంఖ్య ఎక్కువేమో పూజారులను గురుకళ్ అని సంబోధిస్తారు. పూజ, తీర్థ ప్రసాదాలు పూర్తయ్యాక దేవతా విగ్రహాలను హాల్ నుండి తరలించి స్ట్రాంగ్ రూంలో పెట్టి తాళం వేస్తారు. పిల్లల పుట్టు వెంట్రుకలు, అన్నప్రాసం, అక్షరాభ్యాసం వంటి వాటి కోసం కూడా దక్షిణాది భారతీయులు ఇక్కడికి వస్తారు. ప్రొద్దుటూరుకు చెందిన లక్ష్మీనారాయణమూర్తి, కరీంనగర్‌కు చెందిన డాక్టర్ అశోక్ కుమార్ గుడి కమిటీలో సభ్యులు, తెలుగువాళ్లను కలవడం కోసం ఓ ఆదివారం గుడికెళ్లాను. వినాయకచవితి జరిగి ఒకటి రెండ్రోజులైంది. మిగతా దేవుళ్ల మధ్య వినాయకుడి విగ్రహం పెట్టి పూజ చేశారు. కుడుములు, ఉండ్రాళ్లు, పులిహోర, అన్నం, సాంబారు, పెరుగన్నంతో భోజనం పెట్టారు. బనానా లీఫ్ వాళ్లున్నారు కదా....! కార్యక్రమాలయ్యాక వచ్చిన వారంతా తలా ఒక పని ఎంచుకొని అన్నీ సర్దేస్తారు. నా ప్లేట్ కడగడానికి నేను కిచెన్‌లోకి వెళ్లాను. అప్పటికే



అక్కడ కొందరు ఇతరుల ప్లేట్లను శుభ్రం చేస్తున్నారు. వారిలో డాక్టర్ అశోక్‌కుమార్ కూడా ఉన్నారు. నా ప్లేట్ లాగేసుకున్నారు. నేను కూడా అక్కడున్న ప్లేట్లు కడగడానికి సిద్ధపడితే, భలేవారే మీరు అతిథులు అంటూ అక్కడి నుండి బలవంతంగా పంపేశారు. 45 ఏళ్ల అశోక్‌కుమార్ స్కాట్లండ్ తెలుగువాళ్ల సంఘానికి అధ్యక్షుడు కూడా. గ్లాస్గో యూనివర్సిటీ, స్ట్రెత్‌క్లైయిడ్ యూనివర్సిటీలో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల కోసం వెళ్తున్న వారివల్ల గ్లాస్గో నగరంలో తెలుగు వారి సంఖ్య కూడా క్రమంగా పెరుగుతుంది.

వరకట్నాలు... కన్యాశుల్కాలు లేవు

గ్లాస్గోలో ఒక చర్చిలో జరిగిన పెళ్లికి హాజరయ్యాను. అబ్బాయి అమ్మాయి ఇద్దరూ తెలిసిన వాళ్లే. పెళ్లికి అరవై డెబ్బై మంది దాకా వచ్చారు. మన మాదిరిగా వందలు వేలమంది అతిథులను వారు ఊహించలేదు. మహిళా పాస్టర్ ఆచార్యత్వం చేశారు. రెండు పాటలు, మూడు క్లుప్త ప్రసంగాలు, మూడు సందేశాలు 45 నిమిషాల్లో పెళ్లి తతంగమంతా పూర్తయింది. మన చర్చిల్లోల్లాగ ఎడతెగని ప్రార్థనలు, ప్రసంగాలు చేయనందుకు ఊపిరి పీల్చుకొన్నారు. పెళ్లి తంతులో భాగంగా వధూవరులు చర్చి బయటికి వచ్చి రోడ్డు ఊడ్చారు. వరుడు ఊడ్చుతుండగా వధువు చేటతో చెత్త ఎత్తేసింది. పెళ్లికి హాజరయిన కొందరు కాగితాలు చింపి రోడ్డుపై వేస్తూ వధూవరులను కొద్దిసేపు ఆటపట్టించారు. దంపతులిద్దరూ కలిసి సంసార భారాన్ని మోయాలని చెప్పడమే ఆ ఆచారానికి అర్థమని మాకు వివరించారు. వరుడు స్కాట్లండ్ వాసి, వరుడి కుటుంబ సభ్యులు కిల్ట్‌ను వేసుకొని వచ్చారు. కిల్ట్ అంటే స్కర్ట్‌లాంటిది. నోరు జారి కూడా మనం కిల్ట్‌ను స్కర్ట్ అనకూడదు. వాళ్లు చాలా బాధపడ్తారు. వధువు నాన్న నల్లజాతి వాడు. కనుక ఆంగ్లేయులు, నీగ్రోలు, కొందరు భారతీయులు, ఆంగ్లేయ యువతులను పెళ్లాడిన ఇద్దరు చైనీయులు. వసుదైక కుటుంబం అన్నట్లుగా ఆ పెళ్లి జరిగింది. పెళ్లి తర్వాత రిఫ్రెష్‌మెంట్లు. రాత్రికి డిన్నర్. నేను గ్లాస్గో వెళ్లే నాటికే డిన్నర్‌కు ఆహ్వానితుల జాబితాను ఖరారు చేశారు. కనుక డిన్నర్‌కు నాకు ప్రవేశం లేదు. హోటల్‌లో డిన్నర్. అతిథులు ఎవరికి కావాల్సింది వారు ఆర్డర్ ఇచ్చుకున్నారు. ఎవరికి వారే బిల్లు చెల్లించుకొన్నారు. వరుడి తల్లి తన ఇంట్లో పెళ్లి కేక్ చేసుకొచ్చింది. వధూవరులు హోటల్‌లో హాల్ కిరాయి మాత్రం భరించారు. పెళ్లి ఖర్చునంతా వధూవరులిద్దరు కలిసి భరించారు. తల్లిదండ్రులు ఒక పెన్నీ కూడా ఖర్చు భరించనక్కర్లేదు. పెళ్లి కోసం భరించని అప్పులు చేసి అవి తీర్చడంలోనే బతుకులు తెల్లవార్చుకునే సంప్రదాయం అక్కడ లేదు. వరకట్నం, కన్యాశుల్కం అనే మాటే లేదు. పెళ్లి కూతురుకు అవసరమైన అలంకరణలను కూడా అదివరకే పెళ్లయిన వారి నుండి సేకరించి తిరిగి ఇచ్చేస్తారు. ఒక్కొక వస్తువు ఒక్కొక్కరి నుండి తీసుకోవాలన్నది సంప్రదాయ మాట. నేను హాజరయిన పెళ్లిలో పెళ్లి కూతురు స్వంత డబ్బుతో కొన్నది ఆమె ధరించిన ఫ్రాక్ మాత్రమే. ఎంత చక్కటి సంప్రదాయమో కదా! పెళ్లి తతంగం ఆరంభం కావడానికి ముందు ఆ తర్వాత స్కాట్లండ్ సంప్రదాయ వాద్యమైన బాగ్‌పైపర్‌ను ఒక వ్యక్తి వాయిస్తుంటాడు. గ్లాస్గోలో కెల్విన్‌గ్రోవ్ మ్యూజియంతో పాటు ట్రాన్స్‌పోర్టు మ్యూజియం, పోలీస్ మ్యూజియం మొత్తం ఎనిమిది మ్యూజియంలున్నాయి. స్కాట్లండ్ అంతటా మ్యూజియంల్లోకి ప్రవేశం ఉచితం. ట్రాన్స్‌పోర్టు మ్యూజియంతో గుర్రపు బగ్గీ నుండి మొదలెట్టి విమానాల వరకు నమూనాలుంటాయి. వివిధ దశల్లో ఉత్పత్తి అయిన వివిధ రకాల కార్లు, బస్సులు, రైలు డబ్బాలు మోటార్ సైకిళ్లను అక్కడ సేకరించి ఉంచారు. ఆరవకింగ్‌జార్జ్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన రైలు పెట్టెలను కూడా అక్కడ ప్రదర్శనలో ఉంచారు. ప్రపంచంలోని వివిధ శీతోష్ణ స్థితుల్లో పెరిగే మొక్కలను, చెట్లను గ్లాస్గో బొటానికల్ గార్డెన్‌లో చూడవచ్చు. గ్లాస్‌హౌజ్‌లో కృత్రిమంగా ఏర్పాటు చేసిన వాతావరణంలో మొక్కలను, చెట్లను పెంచుతారు. మన వేపచెట్టు మొక్కను, మల్లెలు, కనకాంబరాలను, అక్కడ చూడవచ్చు.

అంతరాలు అధికమే

పెట్టుబడిదారీ దేశం కనుక ఆదాయాల్లో అంతరాలు చాలా ఎక్కువ. ఒకనాడు గొప్ప పారిశ్రామిక కేంద్రమైన గ్లాస్గోలో పరిశ్రమలు మూతబడ్డాయి. కార్మికులు నిరుద్యోగులయ్యారు. ఐటి ఆధారిత సెక్టర్ అందరికీ ఉద్యోగాలివ్వ లేకపోయింది. నిరుద్యోగులు, పేదల సంఖ్య పెరిగింది. ఆటోమేషన్ కూడా ఎక్కువే. అందుకే కార్మిక వాడల్లో అసహనం వుంటుంది. ఆ వాడల్లోకి వెళ్తే వేధింపులుంటాయని ఏషియన్లు చీకటి బడ్డాక ఆ వాడల్లోకి వెళ్లకుండా జాగ్రత్త పడ్తారు. ఏషియన్లు వచ్చి తమకు ఉద్యోగాలు లేకుండా చూస్తున్నారని వారి అభిప్రాయం. అలాగే ప్రజల్లో మాదక ద్రవ్యాల ఉపయోగం, మితిమీరిన మద్య సేవనం పెరిగిపోయాయని అక్కడి అధ్యయనాలు ఆందోళన వ్యక్తం చేస్తుంటాయి. ఆరు ఏడు తరగతుల్లోకి రాగానే పిల్లలు చేతికి అందకుండా పోతారని పెద్దలు బాధపడ్తుంటారు. యువతీ యువకులు పెళ్లి చేసుకోకుండా కలిసి జీవించడం పెరుగుతోంది. పెళ్లి చేసుకొనే వారి సంఖ్య తగ్గుతోంది. ఈ ధోరణి తీవ్రమైన సామాజిక సమస్యలను సృష్టిస్తుందని ప్రభుత్వాలు భయపడ్తున్నాయి. ఇప్పటికే మున్సిపల్ కౌన్సిళ్లు నిర్వహిస్తున్న కేంద్రాల్లో అనాథ బాలల సంఖ్య వేలల్లో ఉంటోంది. సింగిల్ పేరెంట్ అంటే తల్లి లేదా తండ్రి మాత్రమే ఉంటే ఇళ్ల సంఖ్య పెరుగుతోంది. దీనివల్ల పిల్లల పెంపకం సరిగ్గా ఉండదు. గ్లాస్గో నగరం విస్తరిస్తోంది. అయితే సింగిల్ పేరెంట్ ఇళ్ల సంఖ్య పెరుగుతోంది. ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ ధరలు చుక్కలనంటాయి. మధ్య తరగతికి కూడా స్వంత ఇల్లు గగనకుసుమం అయింది. అక్కడ స్థూలకాయుల సంఖ్య పెరగడం పట్ల కూడా అధ్యయనాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జననాల రేటు తగ్గుతోంది. నగరాల్లో జనసంఖ్య తగ్గుతోంది. అది కూడా వారికి ఆందోళన కల్గించే అంశం. కొన్ని దశాబ్దాల్లో పని చేయగల వయస్సులో ఉండే వారి కంటే పెన్షనర్ల సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశముందని వారి అంచనా.

విలియం వ్యాలెస్ పేరు ప్రస్తావించకుండా గ్లాస్గో గురించి చెప్పడం భావ్యం కాదు. ఆయన వీరోచిత గాథ ఇతివృత్తంగా హాలీవుడ్ వారు బ్రేవ్‌హార్టు అనే సినిమా తీశారు. స్కాట్లండ్ స్వాతంత్ర్యం కోసం ఇంగ్లీషు రాజులతో పోరాడిన యోధుడు. ఆయనను ఇంగ్లండ్ రాజు బంధించి లండన్ నడివీధిలో చిత్రహింసలు పెట్టి తల నరికించి చంపాడు. స్కాట్లండ్ వాసులకు ఆయనపై విపరీత ప్రేమాభిమానాలు. లండన్‌లో ఆయనను చిత్రహింసలు పెట్టి చంపిన చోట ఉన్న స్థూపం దగ్గర పుష్పగుచ్ఛాలుంచి నివాళులు అర్పిస్తుంటారు. వాలెస్ పోరాట కేంద్రం గ్లాస్గోనే. ఆయన స్వగ్రామం, ఆయన పట్టుబడిన గ్రామం గ్లాస్గో సరిహద్దులోనే ఉంటాయి. ఆయన పట్టుబడిన గ్రామం సందర్శించాను. గుర్తుగా అక్కడ ఒక స్థూపం నిర్మించారు. అప్పటికే చీకటి పడినందున ఆ ఫొటో తీసుకోలేకపోయా.

*

డా॥ మంతెన సూర్యనారాయణ రాజు



"అరే రాజమల్లయ్య దగ్గర అప్పుతెచ్చిన అన్న తాలూకు లక్ష..." అంటూ సొమ్ము గుర్తుకొచ్చి గాబరాపడి పోయాడు. ముఖం రంగు మారిపోయింది. "ఆ పైసల్ తీస్కుని పోకపోతే అన్నకి ముఖం ఎల్లచూపియ్యాల. వదినమ్మ రాములమ్మ బయల్దేరేటప్పుడే ఎన్నో జాగ్రత్తలు బోధించింది" అంటూ దిగిపోయాడు. పరుగులాంటి నడకతో సర్కారు దవాఖానావైపు వేగంగా వగరుస్తూ వెళ్లాడు. అదే సెక్యూరిటీ వాడు యాదగిరిని చూసి "మల్లా ఎందుకింత జల్దీగ వచ్చినవ్" అంటూ అడిగాడు. ముఖం వేలాడేస్తూ యాదగిరి "అన్నా! నన్ను ఒకసారి లోనికి పోనివ్వు. నీ సాయం యాది మర్చిపోను. అక్కడ నా వస్తువులు మర్చిపోయా! బాంచన్ నీ కాల్మొక్తా! జరపోనీ" అంటూ దేబిరించాడు. ఏమనుకున్నాడో ఏమో మనసులో, ఆలస్యం చెయ్యకుండా "అసలు నిన్ను ముందుగాల పైసల్ తీస్కొని పంపుడే నేను చేసిన తప్పు. ఏం జేస్త గిక్కడున్నట్టు ఉరుక్కుంటు రావాలే. అట్లైతే పో" అన్నాడు.

దక్కేదుంటే...!

"అరె తమ్మీ! యాద్గిరీ... నువ్వీ పొద్దు కొల్వు వెల్లవుగదా! ఎట్లనూ ఇంట్లనే ఉంటవ్‌గా! మొన్న మనపోరికి గదే అఖిలకి పసుపుకుంకాలు ఇచ్చుకున్నంగా! షాదీ దగ్గర పడ్తున్నది. మా దోస్త్ రాజ్ మల్లయ్య శంషాబాద్ తాన కొత్తూర్‌లో టీచర్‌గా పనిజేస్తుండుగా! ఆనికి నే ఫోన్ చేసి చెప్పినా! పైసల్ కోసం మా తమ్ముని పంపిస్తున్నా అని. గందుకు నువ్వు జల్దీగా ఆనితానికి పోయి ఇస్తనన్న లచ్చ రూపాయలు తీస్కొచ్చి మీ వదిన రాములమ్మకియ్యి. ఆటితో బంగారం, బట్టల్ ఇంకా ఎన్నో కొనాల్సుండె. పోతవామరి?" అన్నాడు కిషన్ రావు. యాదగిరి అన్న మాటలకు సరే అన్నట్లు తల ఆడిస్తూ "గట్లనే అన్న... మంచిది" అతనన్నాడు. కిషన్‌రావు భార్యతో "రాములమ్మా? నువ్వు గరమ్ గరమ్‌గా చాయ్ తీస్కరా! యాద్గిరి పొయ్యి పైసల్ దెస్తడు" అంటూ కంగారు పెట్టాడు.

"జర్రంత ఆగు... మర్దీ! తెచ్చేటప్పుడు బద్రం. అసలే దునియాల లంగాకొడుకులు (మోసగాళ్లు) మస్తుమందున్నారు" అని లోనికెల్లి చాయ్ పాత్ర దింపి రెండుగ్లాసుల్లో పోసి భర్తకీ, మరిదికీ అందించింది.

చాయ్ తాగాక యాదగిరి "అన్నా నే పోయొస్తా!" అంటూ బయల్దేరాడు. అతగాడు పొట్టిగా నల్లగా , దుబ్బుగా(లావు) పొట్ట పైకి కన్పిస్తూ కొన్ని ప్రత్యేకతలతో ఉంటాడు. కర్ణాటకకు చెందిన అయ్యంగారి బేకరీలో పనిచేస్తుంటాడు. కేకులు తయారు చెయ్యడంలో ఎక్స్‌పర్టని జనం యాదగిరిని మెచ్చుకుంటుంటారు. బేకరీ యజమాని యాద్గిరిని ఎన్ని సెలవులు వాడుకున్నా ఏమీ అనడు. బస్టాండుకు చేరి శంషాబాద్ వెళ్లే బస్సు ఎక్కాడు యాదగిరి. అసలే వేసవికాలం ఎండ. బస్సులో జనం కూర్చోను చోటు దొరక్క నిలబడి, బస్సు అదిరిపడుతుంటే ఒకళ్లమీద ఒకళ్లు పడుతున్నారు. ఎలాగైతేనేం అతి కష్టం మీద పైన రాడ్ పట్టుకుని నిల్చున్నాడు. కొత్తగా తయారైన ఎయిర్‌పోర్టుకు కాస్త ముందు దిగి టైమ్ చూసుకుంటే గంటా నలభై నిమిషాలు పట్టింది. దప్పికై ఒకచోట బడ్డీ దగ్గరకెళ్లి ఛోటా పెప్సీ తాగాడు. కొత్తూరు పోయేందుకు ఆటోగానీ, బస్సుగానీ దొరకలేదు. అరగంట బీడీలు కాలుస్తూ గడిపాడు. సెల్ రింగైంది. యాద్గిరి భార్య అండమ్మ భర్తతో

"ఈరోజు నువ్వు కొల్వుకు పోతలేవుగా! సర్కార్ దవాఖాన్ల, మా బావ గదే మా అత్తకొడుకు ఆపరేషన్ సేపిచ్చుకున్నడు. నువ్వు తిరిగి వస్తా ఆన్ని జూసిరా" అంది.

అప్పుడే బస్సు వచ్చింది. అట్లనే అని చెప్పి అది ఎక్కి కూర్చున్నాడు.

ఆపసోపాలు పడుతూ మండుటెండలో రాజమల్లయ్య ఇల్లు వెదుక్కుంటూ వెళ్లి బజర్ నొక్కాడు యాదగిరి. అతని భార్య డోర్ ఐ లోంచి చూసి తలుపులు తెరిచింది. కళ్లతో లోనికి రమ్మన్నట్లు ఆహ్వానించింది. రాజమల్లయ్య తన అన్నకు దోస్త్ అయిన అతగాడిని ఏ నాలుగైదు సార్లో చూశాడు యాద్గిరి. ఆలస్యం చేయకుండా

"అన్న నీతాన పైసల్ తీస్కురమ్మని తోలిండు. జల్దీగా పైసలిస్తే నే పోత" అన్నాడు.

కుర్చీ చూసి కూర్చోమని రాజ మల్లయ్య లోనికెళ్లి పది వందనోట్ల కట్టలు తెచ్చి యాదగిరికిచ్చాడు.

"మంచిగ లెక్కపెట్టుకుని తీస్కపో" అన్నాడు.

అవి మొత్తం లెక్కపెట్టుకుని వాటిని ఒక గుడ్డ సంచిలో దాచి పెట్టి చొక్కా వెనకున్న బనీను లోపలికి జారవేశాడు. బెల్ట్ టైట్ చేసుకుని లేస్తూ

"నేనొస్తా! అన్నకు నువ్వు నాకు పైసలిచ్చినట్టు ఫోన్ చేసి చెప్పుమల్లా" అన్నాడు.

"గట్లనే భద్రం" అన్నాడు రాజమల్లయ్య. అతని భార్య

"చాయ్‌గానీ, నీళ్లు గనీ తాగిపోదువు" అంది. "నే తాగ" అంటూ

బయల్దేరి రోడ్డుమీదికొచ్చి ఆటో ఎక్కాడు.

శ్రీమతి ఇంటినుండి ఫోన్ చేసి దవాఖాన్ల జబ్బుపడి ఆపరేషన్ చేపిచ్చుకొన్న అందమ్మ బావని చూడాలని ఆస్పటల్ దగ్గర బస్సు దిగాడు. టైమ్‌గాని టైమ్, లోనికి పోవడానికి సెక్యూరిటీ ప్రాబ్లం. ఎలాగిప్పుడు అనుకుంటూ గేటు ముందుకెళ్లి నిలబడి చిన్నగా నవ్వాడు. ఆ నవ్వుకే అతని పొట్ట పైకీ కిందకీ ఊగసాగింది. సెక్యూరిటీ వాడు యాదగిరిని చూసి

"ఓ పొట్టాయన, ఏంది? ఈ టైంల వచ్చినవ్! పోయి మూడు కొట్టంగనే రా" అంటూ అటకాయించాడు.

యాదగిరి తిరిగి అదే నవ్వు ముఖాన పులుముకుంటూ

"అన్నా!అన్నా! నే సానాదూరం నుండి ఎండలోపడి వచ్చిన! గింత గరమ్ నుండి మల్ల పోవుడూ వచ్చుడూ అంటే కష్టం" అంటూ పదినోటు అతని షర్ట్ పాకెట్లో కూరాడు.

ఏమనుకున్నాడో ఏమో "సరే పో మల్లా! గనీ జల్దీగా పని ముగించుకుని ఉరుక్కుంటూ రావాల! లేకుంటే నాకు మాట వస్తది" అన్నాడు.

ఆపరేషన్ వార్డులోకి చూస్కుంట వెళ్లి యాదగిరి అతని బంధువుల్ని ముందు పలకరించాడు. పేషెంటు దగ్గరకెళ్లి ఎట్లుందని పలకరించి, కొద్దిసేపు అతని యోగక్షేమాలు అడిగి నేను పోయొస్తా అంటూ లేచాడు. నాలుగడుగులు ముందుకు వేశాడో లేదో కడుపులో ఒకటే గడబిడగా ఉంది. పక్కింటివాళ్లు పంపిస్తే పొద్దునే అందమ్మ భర్తకి మసాలాతో నసాళమంటే వేడివేడి బిర్యానీ తినిపించింది. పాయ్‌ఖానాకి పోక తప్పదిప్పుడు. బనీను వెనక దాచిన దాచిన లక్షరూపాయల మాట యాది(జ్ఞాపకం) కొచ్చి సరిగా ఉందో లేదో చూసుకున్నాడు. కనిపించిన ఆసుపత్రి స్టాఫ్‌ని దగ్గరకు పిలిచి

"పాయ్‌ఖానాకు పోవాలె, ఎటుపోవాలి?" అంటూ అడిగాడు.

వాడు యాదగిరి జేబువైపు పళ్లికిలిస్తూ చూసి, అంతలోనే కోపం తెచ్చుకుని చిరాగ్గా ముఖం చిట్లించాడు.

"సీదాజావ్! దీవార్‌కే పీచే..." అని అటువైపు వేలు చూపించాడు.

భయం భయంగా అటువెళ్లాడు. అన్నీ ఒకే మాదిరిగా ఉన్నాయి. ఒకదానిలో నీళ్లు చుక్కలుగా పడుతున్నాయి. మరో లెట్రిన్ శుభ్రంగా క్లీన్ చెయ్యక కంపుకొడుతోంది. మరోటి భయంకరంగా ఉంది. తర్వాత దాన్లో దూరి తలుపువేశాడు. పేంట్ హేంగర్ లాంటి మొల కనిపిస్తే దానికి తగిలించి, బనీను క్రింద పెట్టిన లక్ష సొమ్ము దాచిన సంచి తీసి ఎత్తైన కిటికీని ఎగిరి అందిపుచ్చుకుని ఎలాగైతేనేం వెనక్కి తోసేశాడు.

లెట్రిన్‌కెళ్లి నీళ్లుకొట్టి పేంటు వేసుకుని భారం దిగినట్టె ఈల వేసుకుంటూ బైటికి వచ్చేశాడు. అప్పుడే పాయ్‌ఖానాలు క్లీన్ చేస్తూ ఒకామె, వెంటనే వాటిలో ఫినాయిల్ చిమ్ముతూ మరొకామె బయల్దేరారు. యాదగిరి మామూలుగా నడుస్తూ దవాఖానా మెయిన్‌గేటు దగ్గరకొచ్చాడు.

సెక్యూరిటీ సెల్యూట్ కొడుతూ "సారూ! నువ్వు పొట్ట దగ్గించుకోక పోతే నాలా అవస్థపడతావ్" అన్నాడు.

ఏదో ఆలోచిస్తున్న యాదగిరి నవ్వుతూ వెళ్లొస్తానన్నట్లుగా సైగ సేసి వెళ్లిపోయాడు. బస్సు లక్కీగా ఆగివుంది. యాదగిరి ఎక్కేశాడు. కండక్టర్ టిక్కెట్లు కొడుతున్నాడు. బస్సు కదిలేటప్పటికి ఎవడో మినిస్టరొస్తున్నాడంటే ట్రాఫిక్ జామ్ చేశారు పోలీసులు. ఒకపక్క ఆ మినిస్టర్ పోవడానికి ఖాళీ అయ్యింది రోడ్డు. కూర్చున్న సీట్లో జేరగిలబడి పొట్ట తడుముకున్నాడు. దీని గురించేగా ఆ సర్కార్ దవాఖానా సెక్యూరిటీ కామెంట్ చేసింది.

"అరే రాజమల్లయ్య దగ్గర అప్పుతెచ్చిన అన్న తాలూకు లక్ష..." అంటూ సొమ్ము గుర్తుకొచ్చి గాబరాపడి పోయాడు.

ముఖం రంగు మారిపోయింది. "ఆ పైసల్ తీస్కుని పోకపోతే అన్నకి ముఖం ఎల్లచూపియ్యాల. వదినమ్మ రాములమ్మ బయల్దేరేటప్పుడే ఎన్నో జాగ్రత్తలు బోధించింది" అంటూ దిగిపోయాడు.

పరుగులాంటి నడకతో సర్కారు దవాఖానావైపు వేగంగా వగరుస్తూ వెళ్లాడు. అదే సెక్యూరిటీ వాడు యాదగిరిని చూసి

"మల్లా ఎందుకింత జల్దీగ వచ్చినవ్" అంటూ అడిగాడు.

ముఖం వేలాడేస్తూ యాదగిరి "అన్నా! నన్ను ఒకసారి లోనికి పోనివ్వు. నీ సాయం యాది మర్చిపోను. అక్కడ నా వస్తువులు మర్చిపోయా! బాంచన్ నీ కాల్మొక్తా! జరపోనీ" అంటూ దేబిరించాడు. ఏమనుకున్నాడో ఏమో మనసులో, ఆలస్యం చెయ్యకుండా "అసలు నిన్ను ముందుగాల పైసల్ తీస్కొని పంపుడే నేను చేసిన తప్పు. ఏం జేస్త గిక్కడున్నట్టు ఉరుక్కుంటు రావాలే. అట్లైతే పో" అన్నాడు. గుండె వేగంగా కొట్టుకోసాగింది. ఆ పైసలు అక్కడ లేకుంటే ఏం చెయ్యాలె అనుకున్నాడు. ఎండ చాలా భయంకరంగా కాస్తోంది. జన సంచారం అంతగా లేదు. ఎలాగైతే గుర్తు చేసుకుంటూ ఇదంటే ఇదని ఒక్కో పాయిఖానా చూసుకుంటూ పోతున్నాడు. ముందు ఆరూ మగాళ్లవి. ఆ తర్వాతవి ఆడాళ్ల పాయిఖానాలు.

ముందు రెండింట్లో వెతికితే ఫలితం లేదు. అవి తను వద్దని వదిలేసినవి. ఏడుపు తన్నుకొచ్చేస్తోంది. దేవుణ్ణి తల్చుకుని మూడోదాన్లో పైన వెతికితే అక్కడా అగుపించలేదు. గుండె జారినట్లైంది. అన్న రౌద్రంగా కళ్లలో కళ్లుపెట్టి చూస్తున్నట్లు అనిపించ సాగింది. నాలుగో పాయిఖానాలో దూరాడు. ఎగరగా ఎగరగా తాను పెట్టింది పెట్టినట్టుగానే నోట్లమూట లక్ష దర్శనమిచ్చింది. అతి జాగ్రత్తగా దాన్ని తీసి యథాస్థానంలో పెట్టి బెల్ట్ టైట్‌గా బిగించుకున్నాడు. తిరిగి ఆలస్యం చెయ్యకుండా మెయిన్‌గేట్ దగ్గరకొచ్చాడు యాదగిరి. తనకు లోనికెళ్లడానికి రెండు సార్లు పర్మిషన్ ఇచ్చిన సెక్యూరిటీ వాడు పక్కకెళ్లి సిగరెట్ కాలుస్తూ పక్కవానితో

"నరసింహా! నే సిగరెట్ తాగొస్తా జర సూసుకో మల్ల" అన్నాడు.

ఆ నరసింహం, పాత సెక్యూరిటీలు చూస్తుండగానే బైటికి పోతూ యాదగిరి కనిపించాడు. పాతవాడు సిగరెట్ తాగుతూనే యాదగిరిని చూస్తూ అనుమానంగా "ఇదేందివయ్యా! ఇందాక సూసినప్పుడు నీ పొట్ట చిన్నగుండె. గిప్పుడింతలో అంత పెద్దగ ఎట్లయ్యింది! మన్ను తింటున్నవా! ఇనుపముక్కలు తింటున్నవా! ఎందుకో నిన్ను చూస్తే బేజారుగున్నది" అన్నాడు. "అమ్మో వీడిప్పుడు నాదగ్గరకొచ్చి చొక్కాబనీను విప్పమంటాడేమో! ఈ సొమ్ము నీవెక్కణ్నుంచో దొంగిలించి తీసుకుపోతున్నావంటాడేమో! ఒకవేళ పోలీసుల్ని పిలిస్తే..." ఇన్ని అనుమానాలు అతగాడిని వెంటాడసాగాయి.
ఎట్టకేలకు ధైర్యం తెచ్చుకుని "అన్నా! గదంతా నా మీద నీకున్న అభిమానంలే!" అని మెల్లిగా అక్కణ్నుంచి బైటపడ్డాడు.

ఈలోగా అదృష్టం కొద్దీ నరసింహం దగ్గరగా ఓ వ్యక్తివచ్చి లోపలికి పోనివ్వమంటూ బతిమాలసాగాడు. నరసింహం "మూడుకొట్టంగరా! లేకుంటే బాహర్ జావ్" అన్నాడు గేటు తలుపు దగ్గరగా లాగుతూ. ఈ బేరం సాగుతుండగా వచ్చిన వ్యక్తి గత్యంతరం లేక ఇరవై నోటు అయిష్టంగా ఫ్యాంట్ బ్యాక్ పాకెట్‌లోది తీసి ఇచ్చాడు. అది మంచిదో జాలీనోటో అనుమానంగా కిందికీ మీదికీ తిప్పి చూశాడు నరసింహ. లోపలికి పోతూ మూడు గంటల దాకా ఈగేటు దగ్గర ఆగితే నే నూరికి పోయే బస్సు మిస్సవక తప్పదని ఆ వ్యక్తి తనకి తానే జవాబు చెప్పుకున్నాడు. యాదగిరి వెళ్లే బస్సు వచ్చేటప్పటికి టైం చాలా పట్టింది. ఈ లోగా ఓ బీడీ తగలేశాడు యాదగిరి.

బస్సు నెంబర్ చూసి ఎక్కి హమ్మయ్య అనుకుంటూ అన్న ఇంటికి చేరుకున్నాడు. జరిగింది జరిగినట్టుగా అన్న భార్య రాములమ్మకు చెప్పాలనుకున్నాడు. ఆ ముచ్చట చెపితే తానే పల్చనైపోతాననుకుని ఆ ప్రయత్నం మానుకున్నాడు. కిషన్ రావు కూతురు అఖిల కాకయ్యను ముందస్తుగా చూసింది. "అమ్మా! కాకయ్య వచ్చిండు. పైసల్ తెచ్చిండు" అంటూ పిలిచింది. రాములమ్మ అక్కడికొచ్చి "మీ అన్న నీతాన పైసల్ లెక్కపెట్టుకొని నన్ను బద్రంగా దాయమన్నాడు. బిడ్డా! అఖిలా కాకయ్యకు మంచిగ చయ్ పెట్టి తీసుకురా రాదె" అంది. లోపల్నుంచే "అట్లనే అమ్మ. నువ్వు పైసల్ లెక్కపెట్టుడు షురుజెయ్యి మల్ల" అంటూ కర్తవ్యోపదేశం చేసింది. వరుసగా కట్టలన్నీ ఎంచిచూస్తే లక్షా కరెక్టుగా సరిపోయింది. గ్లాసుతో తెచ్చి యాదగిరికి అఖిల చాయ్ అందించింది. అది తాగి లేస్తూ "వదినా! పోరీ నే పోయొస్తా!" అన్నాడు. "మంచిది" అంటూ ఆ తల్లీ కూతుళ్లిద్దరూ యాద్గిరిని గడపదాకా సాగనంపారు.

❋

గుండె జబ్బులు అవగాహన

డా॥ ఎం.ఎఫ్.గోపీనాథ్
ఎండి., డి.ఎం (కార్డియాలజీ)
స్పందన హాస్పటల్స్
హార్ట్ అండ్ మల్టీ స్పెషాలిటీస్,
ఖమ్మం.
ఫోన్:9440145235

భారతీయ సంతతిలో, గుండె జబ్బుల్లోనే ప్రమాదకరమైన హార్ట్‌ఎటాక్స్ పెరగడం మొత్తం వైద్య రంగాన్ని తీవ్రంగా కలవరపరుస్తున్న విషయం. ఈ కలవరపాటుకు కారణం ఏమంటే మన దేశంలో 30-50 సంవత్సరాల వయస్సులో ఉన్న వారికి హార్ట్ ఎటాక్ వస్తే వీరిలో ఎక్కువ శాతం హఠాన్మరణాలు సంభవిస్తున్నాయి. కుటుంబ పోషణ భారమంతా మోసే వ్యక్తి (తండ్రి మీద)కి ఇలా జరిగితే ఈ విషాదం కుటుంబం మొత్తాన్ని కోలుకోని దెబ్బతీస్తుంది. మన దేశంలో ఈ దారుణమైన ఆర్థిక, మానసిక పరిస్థితిని లక్షల కుటుంబాలు ఎదుర్కొంటున్నాయి. అటువంటి గుండెజబ్బులకు సంబంధించిన అవగాహన కలిగించే వివరాలు మీకోసం ...

600 కోట్ల ప్రపంచ జనాభాలో 110 కోట్ల మంది భారతదేశంలో నివశిస్తున్నారు. మిగతా ప్రపంచ దేశాల్లో స్థిరపడిన మొత్తం భారతీయ సంతతిని పరిగణనలోకి తీసుకుంటే మొత్తం 120 కోట్లు ఉండవచ్చునేమో. ఇంత పెద్ద జనాభాలో ప్రతి సంవత్సరం ఎంత తక్కువగా అంచనా వేసినా 50 లక్షల మంది హార్ట్ ఎటాక్స్‌కి గురవుతున్నారు. వీరిలో మరణించేవారి సంఖ్య అధికం. తక్కువ వయస్సులో చనిపోయే వారిలో అధిక సంఖ్యాకులు భారతీయ సంతతి వారే కావడం గమనార్హం. దీనికి ప్రధానంగా జన్యుపరమైన (జీన్స్) కారణాలే ఎక్కువని నిర్ధారించబడింది.

సాధారణంగా గుండె జబ్బులు 5 రకాలు. అవి :

ఏ). పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు : ఉదా॥ గుండెలో రంధ్రాలు

బి) బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ తదితర మైక్రో ఆర్గానిజమ్స్ (కంటికి కనబడని సూక్ష్మ క్రిములు) వల్ల అంటే ఇన్ఫెక్షన్ వల్ల వచ్చేవి

సి) హార్ట్ ఎటాక్స్ : గుండెకి రక్తాన్ని సరఫరా చేసే రక్త నాళాల్లో కొవ్వు పదార్థం, అలాగే రక్తం గడ్డలు ఏర్పడినందు వల్ల గుండె కండరం చచ్చుపడి పోయినందువల్ల వచ్చే జబ్బు (కరోనరీ ఆర్టరీ డిసీజ్)

డి) అనేక తెలియని కారణాల వల్ల గుండె కండరాలు బలహీన పడడం, గుండె పెరగడం (కార్డియో మయోపతి)

ఇ) హై బిపి వల్ల వచ్చే గుండె జబ్బులు

ఎఫ్) గుండె పై పొర (పెరికార్డియమ్)కు వచ్చే జబ్బులు (పెరికార్డియల్ డిసీజెస్)

గుండెపోటు

హఠాన్మరణాలకు కారణభూతమైన హార్ట్ ఎటాక్స్ (**గుండెపోటు**) గురించి కొంచెం వివరంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఇతర దేశ ప్రజల కన్నా ఎక్కువ సంఖ్యలో మన దేశ సాధారణ పౌరులు దీని బారిన పడుతున్నారు. కారణాలేవంటే...

1. మన దేశస్తుల్లోనే మరే ఇతర దేశ ప్రజల కన్నా ఎక్కువగా హార్ట్ ఎటాక్స్ వస్తున్నాయి. ఎంత ఎక్కువంటే అమెరికన్ల కంటే నాలుగు రెట్లు, చైనీయులకంటే 6 రెట్లు, జపనీస్ కంటే 7 రెట్లు ఎక్కువ. ఇందుకు గల కారణాలు తరువాత వివరిస్తాను.

2. ఇతర దేశస్తులతో పోల్చినప్పుడు భారతీయుల్లో 50 సంవత్సరాల లోపు వారికి హార్ట్ ఎటాక్స్ ఎక్కువగా వస్తున్నాయి.

3. హార్ట్ ఎటాక్ వచ్చిన తరువాత, మిగతా దేశస్థుల కంటే ఎక్కువ శాతం మన వాళ్లు చనిపోతున్నారు. ఇందుకు కారణం జబ్బు తీవ్రత, సమయానికి వైద్య సహాయం పొందలేకపోవడం, ఆలస్యంగా నిపుణులను సంప్రదించడం.

4. మన ప్రజలు ఛాతీలోను, కడుపుపై భాగాన్నో, వీపు వైపునో నొప్పి వచ్చినప్పుడు గాసెస్/ఎసిడిటి అనో కండరాల నొప్పి అనో ఏవో యాంటాసిడ్స్ తీసుకుంటున్నారు. ఇదంతా అవగాహనా రాహిత్యం. ఆరోగ్యవంతమైన అలవాట్ల పట్ల అశ్రద్ధ, నివారణ కన్నా జబ్బు వచ్చినప్పుడే హాస్పటల్‌కు వెళ్ళొచ్చులెమ్మనుకునే నిర్లక్ష్యం, జబ్బు ఉన్నా నాకెందుకుంటుందిలే అనే ధీమా, జబ్బు లక్షణాలు (నొప్పి/ ఆయాసం/ కళ్లు తిరగడం/గుండె దడ/ విపరీతమైన బలహీనత) ఉన్నా కుటుంబ సభ్యులకు తెలియపర్చకపోవడం-ఇవన్నీ జబ్బు తీవ్రతను పెంచి సకాలంలో వైద్యం అందక అకాల మరణాలకు దారితీస్తున్నది.

గుండెపోటు(హార్ట్ ఎటాక్) గురించి :

➡ మనిషిలో గుండె బరువు సుమారు 250 గ్రాములుంటుంది.

➡ ఈ గుండె కండరాలకు మిగతా శరీరంలోని కండరాలకు మాదిరిగానే రక్తం అవసరం.

➡ రక్తాన్ని గుండెకు అందించే రెండు 3-4 మి.మీ. సైజులో ఉండే రక్త నాళాల్ని కరోనరీ ఆర్టరీస్ అంటారు (కరోనరీ ధమనులు).

➡ ఈ కరోనరీ ఆర్టరీస్‌లో కొవ్వు పదార్థం నెమ్మది, నెమ్మదిగా చేరి (కొన్ని సంవత్సరాల పాటు) కొవ్వు పదార్థం మీద రక్తపు గడ్డలు ఏర్పడడం వల్ల ఏంజైనా అంటే ఛాతీనొప్పి/ ఆయాసం/కళ్లు తిరగడం/ గుండెపోటు లేక హార్ట్ ఎటాక్ వస్తుంది.

➡ గుండెపోటు హఠాత్తుగా వస్తుంది. కాని దీనికి కారణమైన

అలవాట్లు, రక్త నాళాల్లో కొవ్వు పదార్థం చేరడం, తదితర అంశాలు అన్నీ హఠాత్తుగా జరిగేవి కావు. ఈ ప్రక్రియకు కొన్ని సంవత్సరాలు పడుతుంది.

➡ హార్ట్ ఎటాక్ వచ్చిన ప్రతి వంద మందిలో 25 మందికి నొప్పి ఉండదు. వారికి కేవలం ఆయాసం రావడం, కళ్లు తిరిగి పడిపోవడం, లేక చెప్పలేనంత బలహీనత రావడం ఉంటుంది.

➡ షుగర్ ఉన్న రోగులకు, స్పాండిలోసిస్ ఉన్న రోగులకు ఛాతీలో నొప్పి తెలియదు.

➡ ఎసిడిటి ఉన్న వారికి గుండెనొప్పిని గుర్తించడం కష్టమవుతుంది.

➡ గుండె నొప్పి వచ్చిన వారికి రక్త నాళాల్లో ఏర్పడిన రక్తపు గడ్డల్ని కరిగించడానికి ఖరీదైన మందులు వాడవలిసి ఉంటుంది. లేక హార్ట్‌ఎటాక్ వచ్చిన వెంటనే ఆసుపత్రిలో చేరితే ప్రైమరీ యాంజియో ప్లాస్టీ సర్జరీ(స్టెంట్) చేయవచ్చు. ఇది ఖర్చుతో కూడుకున్నది.

చికిత్స :

☛ బీపీ, షుగర్ ఉన్న వారికి, పొగతాగే వారికీ హైకొలెస్ట్రాల్ ఉన్న వారికి ఊబకాయం, హార్ట్‌ఎటాక్స్ ఎక్కువగా వస్తాయి.

☛ షుగర్ ఉన్న రోగులకు హార్ట్ ఎటాక్ వస్తే వీరిలో మరణించే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది.

☛ హార్ట్‌ఎటాక్ వచ్చిన రోగులలో కనీసం 48 గంటల వరకు సీరియస్ కాంప్లికేషన్స్ అంటే, హార్ట్ ఫెయిల్యూర్, గుండె మెల్లగా (నిమిషానికి30-40 సార్లు) కొట్టుకోవడం, గుండె అతివేగంగా అంటే నిమిషానికి 150-500 సార్లు కొట్టుకోవడం లాంటి సమస్యలు వస్తుంటాయి. అందుకే 48 గంటల వరకు ఏమీ చెప్పలేని పరిస్థితి ఉంటుంది. ❋



జి. ఎల్. నరసింహారావు

హైకోర్టు న్యాయవాది, 9848994240

లైసెన్స్ లేకపోతే నష్టమా!

నేను కొత్తగా మోటర్‌బైక్ తీసుకున్నాను. డ్రైవింగ్ లైసెన్సు కోసం 4 రోజులు ఆర్.టి.ఏ ఆఫీసు చుట్టూ తిరిగినా ఫలితం లేదు. ఏవేవో ప్రశ్నలు వేస్తూ నన్ను ఇబ్బంది పెడుతున్నారు. దాంతో గత 6 నెలల నుండి లైసెన్సు లేకుండానే డ్రైవింగ్ చేస్తున్నాను. ఇప్పటికి ఏం కాలేదు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా బండి నడిపిస్తే నష్టామా..? వివరాలు తెల్పగలరు.

సుధాకర్,విజయవాడ.

బైక్ నేర్చుకోవడం ఎంత ముఖ్యమో, డ్రైవింగ్ లైసెన్సు అంతకన్నా ముఖ్యం. ఎంత బాగా బండి నడుపుతున్నారని ఆర్.టి.ఏ ఆఫీసర్లు, ట్రాఫిక్ పోలీసు వారు చూడరు. మీకు డ్రైవింగ్ లైసెన్సు ఉందా? లేదా? అని మాత్రమే చూస్తారు. బండి నడపాలంటే డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరి. లేదంటే చట్ట ప్రకారం నేరం. ఎవరు పట్టుకున్నా ఫైన్ కట్టాల్సిందే. రెండవ నష్టం ఎప్పుడైనా అనుకోకుండా ప్రమాదం జరిగితే, మీ ద్వారా ఎదుటి వారికి జరిగినా, ఎదుటివారి వల్ల మీకు జరిగినా లైసెన్సు లేని కారణంగా మీరు నష్టపరిహారం పొందలేరు. పైగా ఇన్సూరెన్సు వున్నా కవరేజీ ఉండదు.

గతంలోలాగ కాకుండా డ్రైవింగ్ లైసెన్సు (లెర్నింగ్ లైసెన్సు పిరియడ్ దాటిన తర్వాత రెండు రోజుల్లో) పొందడం చాలా సులభం. అశ్రద్ధ చేయకండి. మంచి విధానం కాదు.

తలాక్ ఇస్తే మాత్రం సాయం చేయరా!

ముస్లీం లా ప్రకారం తలాక్ ఇచ్చానని ఆ సమయంలో కొంత మొత్తం "ఇద్దత్" ఇచ్చానని, నన్ను పిల్లల్ని గాలికొదిలేశారు. మా తల్లిగారి పరిస్థితి కూడా అంతంత మాత్రమే. పిల్లలకుగాని, నాకు గాని నా భర్త నుండి ఎటువంటి ఆర్థిక సహాయం పొందలేమా?

రజియా బేగం,కడప.

ముస్లీం చట్ట ప్రకారం ఇద్దత్ ముట్టజెప్పినా, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం భార్యను, పిల్లల్ని సాదవలసింది భర్త, తండ్రి మాత్రమే. మీరు న్యాయవాదిని గాని, లీగల్ ఎయిడ్ అధికార్నిగాని సంప్రదించి తగు సహాయం తీసుకుని, భర్తగారి మీద మెయింటెనెన్సు కేసు వేసుకోవచ్చు. మైనారిటీ తీరే వరకు పిల్లలకయ్యే ఖర్చు అతడే భరించాల్సివస్తుంది.

డాక్టర్ల అశ్రద్ధకు నష్టపరిహారం వుండదా?

డాక్టర్ల అశ్రద్ధతో మా తమ్ముడు అంగవికలుడైనాడు. ఇంజక్షన్ వికటించి కాలు పడిపోయింది. నడవలేక పోతున్నాడు. అతనిప్పుడు ఏ విధమైన పని చేసే పరిస్థితిలో లేదు. డాక్టర్ల నిర్లక్ష్యం వలన ఈ పరిస్థితి ఏర్పడింది. కావున ఎటువంటి నష్టపరిహారం పొందవచ్చు?

కృష్ణ,కర్నూల్.

డాక్టర్ల నిర్లక్ష్యం అని నిరూపించగల్గితే వారినుండి నష్టపరిహారం పొందవచ్చు. మీ ఆరోగ్యంపై అశ్రద్ధ చేసిన డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రిలోవారా! లేదా ప్రయివేటు ఆసుపత్రివారో తెల్పలేదు. ప్రయివేటువారయితే వినియోగదారుల ఫోరంలో, ప్రభుత్వాసుపత్రివారయితే సివిల్ కోర్టులో వేసుకోవాల్సి ఉంటుంది. మీరు వైద్యం కింద ఖర్చు చేసిన మొత్తమే కాకుండా నష్టపరిహారంగా కూడా అతడి ఆదాయ వనరుల నుండి నష్ట పోయిన మొత్తం... భవిష్యత్తు నష్టం... అంతా పొందవచ్చు. ❋

'ఇవాళ కష్టపడితే రేపు సుఖపడతావ్' అని పెద్దలు చెబుతుంటారు. కష్టానికి ప్రతిఫలం సుఖం. సినీ పరిశ్రమలో కష్టానికీ, సుఖానికి అవినాభావ సంబంధముంటుంది. అది ఎన్.టి.ఆర్ నుంచి చిరంజీవి వరకూ, ఇంకా ఎందరో విషయంలో రుజువైంది. లక్ష్మీకాంత్ చెన్నా ఆర్థిక ఇబ్బందులతో ఇంటర్మీడియెట్ వరకే చదివి, అసిస్టెంట్ డైరెక్టర్‌గా, అసిస్టెంట్ ఎడిటర్‌గా పనిచేసి 'హైదరాబాద్ నవాబ్స్'తో దర్శకుడై గుర్తింపు పొందారు. తాజాగా విడుదలైన 'నిన్న నేడు రేపు' చిత్రానికి దర్శకత్వం వహించారు. డబ్బుల్లేక రూపాయి బన్నుతో కడుపు నింపుకున్న లక్ష్మీకాంత్ చెప్పిన సంగతులు...

రూపాయి బన్నే అల్పాహారం, భోజనం

సినిమాల్లోకి రాకముందు మీ గురించి...

మాది విజయవాడ. దిగువ మధ్యతరగతి కుటుంబం. నాన్నగారు రైల్వేలో పని చేసి చనిపోయారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇంటర్మీడియెట్ వరకే చదివాను. డిగ్రీలో చేరినా మధ్యలోనే ఆపేశాను. బతుకుతెరువు కోసం 1996లో హైదరాబాద్ వచ్చాను. ఆ సమయంలో అన్నయ్య శంకర్ ఎడిటింగ్ చేసేవారు. 'శివ', 'రంగీలా' చిత్రాలకు పని చేశారు. రామ్‌గోపాల్‌వర్మతో పని చేయాలన్న ఆకాంక్షను అన్నయ్య ముందుంచాను. ఒక్కసారిగా నవ్వి... 'అసిస్టెంట్ డైరెక్టర్ అవ్వాలనుకుంటే, ముందు నువ్వు ఎడిటింగ్‌లో నాలెడ్జ్ సంపాదించాలి. ఎడిటింగ్ డిపార్ట్‌మెంట్‌లో చేరు' అని సలహా ఇచ్చారు. అలాగే అందులో చేరాను. 1996 నుండి 2000 వరకు 35 సినిమాలకు పనిచేసినా... పేరు ప్రఖ్యాతులు సంపాదించలేకపోయాను. పొట్ట నింపుకోవడానికి సరిపడినంత సంపాదించాను. 'అంతఃపురం', 'నిన్నే పెళ్ళాడతా', 'చిత్రం', 'సముద్రం', 'బాల రామాయణం' చిత్రాలకు పని చేశాను. 2000 సంవత్సరంలో దర్శకుడు తేజాను కలిశాను. అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరతానని అడిగాను. నా కోరికను ఆయన మన్నించారు. ఆయన చిత్రాలకు అసిస్టెంట్ డైరెక్టర్, ఎడిటర్‌గా పనిచేశాను. నేనీరోజు వరకూ ఆయన్నే గురువుగా భావిస్తాను. అనంతరం వర్మ కార్పొరేషన్‌లో సహాయ దర్శకుడిగా పనిచేశాను. డైరెక్షన్ ఛాన్సులకోసం ట్రై చేస్తున్న టైంలో భాస్కర్ వద్ద 'బొమ్మరిల్లు' చిత్రానికి కో-డైరెక్టర్‌గా చేరాను. 'హైదరాబాద్ నవాబ్స్' నిర్మాత ఆర్.కె నన్ను పిలిపించి ఆ చిత్రానికి దర్శకుణ్ణి చేశారు.

'హైదరాబాద్ నవాబ్స్' ఎలాంటి అనుభూతి మిగిల్చింది?

'హైదరాబాద్ నవాబ్స్' నేను ఫలానా అనే గుర్తింపు ఇచ్చింది. టాలీవుడ్‌లో ఒక స్థానం కల్పించింది. డైరెక్టర్స్ అవుదామని రోజూ ఎంతోమంది హైదరాబాద్ వస్తున్నారు. కథకులు డైరెక్షన్ ఛాన్సుల కోసం వచ్చే వారు. ఎంతోమంది నిర్మాతల చుట్టూ రోజూ తిరుగుతుంటారు. వారిని గేటు దగ్గర నుంచే పంపించేయమని నిర్మాతలు తమ సెక్యూరిటీని ఆదేశించడం సహజం. అలాంటిది ఆర్.కె.గారు పిలిచి మరీ నాకు అవకాశం ఇచ్చారు. 'హైదరాబాద్ నవాబ్స్' దర్శకుణ్ణి అని గర్వంగా చెప్పుకోగలను. నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'నిన్న నేడు రేపు' అవకాశం రావడానికి 'హైదరాబాద్ నవాబ్స్' విజయం దోహదపడింది.

'నిన్న నేడు రేపు' గురించి చెబుతారా?

హైదరాబాద్ వచ్చిన కొత్తలో ఈ సబ్జెక్ట్ ప్రిపేర్ చేశాను. ఇది నా కథే. నిరుద్యోగులు మన రాష్ట్రంలో ఏ మూల ఉన్నా... బతుకుతెరువు కోసం హైరాబాద్ వస్తుంటారు. నిరుద్యోగులకు భాగ్యనగరం అమ్మలాంటిది. 'హైదరాబాద్ నవాబ్స్' కన్నా ఈ ప్రాజెక్ట్‌నే ముందు చేద్దామనుకున్నా... అందుకు నిర్మాత దొరకలేదు. ఈ కథ పట్టుకుని ఓ డజను నిర్మాతలను కలిసుంటాను. వైవిధ్యభరితమైన కథలతో వస్తే... కొత్త టాలెంట్‌కు అవకాశం కల్పిస్తామన్నామని యాడ్స్ ఇచ్చే నిర్మాతలను కలిశాను. చివరికి హీరో ఇమేజ్‌కు అనుగుణంగా స్టంట్స్, ఫైట్స్ ఉండే రెగ్యులర్ మాస్ మసాలా కథలడిగేవారు. ఇలాంటి వారి చుట్టూ తిరిగి అలసిపోయాను. ఇండస్ట్రీలో స్థిరపడాలనే ఉద్దేశంతో వారలా అడిగేవారన్న సంగతి అర్థం చేసుకున్నాను.

'నిన్న నేడు రేపు' గురించి చెప్పేముందు ఇద్దరు మిత్రులను ప్రస్తావించాలి. మంజునాథ్, సుధీర్ వర్మ సహకారం మరువలేనిది. వారిద్దరూ లేకపోతే ఈ ప్రాజెక్టే లేదు. ఆఫీసుకు వెళ్తున్నాం అని ఇంట్లో చెప్పి మేం ముగ్గురం ఏడింటికల్లా కాసు బ్రహ్మానందరెడ్డి పార్కుకు చేరుకునేవాళ్ళం. టిఫిన్, లంచ్ చేయడానికి డబ్బులు కూడా ఉండేవికాదు. దగ్గర్లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో రూపాయి పెట్టి బన్ను కొని సరిపుచ్చుకునేవాళ్ళం. అదే మా బ్రేక్ ఫాస్ట్, లంచ్. ఎలా ఎనిమిది నెలలపాటు చర్చించుకున్నాం. స్క్రిప్ట్ రెడీ అయింది. 'హైదరాబాద్ నవాబ్స్' తర్వాత దీన్ని తీశాను.

మీ కథలో ఏమన్నా స్పెషల్ ఉందా?

ఉద్యోగాల కోసం ఎన్నో ఆశలు, కోరికలతో హైదరాబాద్ వచ్చే మధ్యతరగతి యువతీయువకుల కథ ఇది. వాళ్ళలో అంతర్గతంగా ఉండే ఎమోషన్స్ కనిపిస్తాయి. లవ్ స్టోరీ మాత్రం కాదు. పోస్టర్స్‌పై ఇద్దరు హీరోయిన్లను చూసి ఇదేదో ప్రేమ కథా చిత్రమనుకునే పొరబాటు ఉంది. అసలా అంశాన్ని టచ్ చేయనేలేదు.

నటీనటుల గురించి...

'హ్యాపీడేస్' చిత్రం రిలీజ్‌కు ముందే తమన్నాను తీసుకున్నాం. పాత్రకు కరెక్ట్‌గా మ్యాచ్ అయింది. మరో కథానాయిక రేఖ (అక్షర), తమన్నా పెరఫార్మెన్స్ చిత్రానికి చాలా హెల్ప్ అయింది. బాడీ లాంగ్వేజ్‌కు సరిపోయే పాత్రను రవికృష్ణ పోషించాడు. స్క్రీన్‌ప్లే బేస్డ్ చిత్రం కావడంతో హీరోయిజానికి తావులేదు.

సినిమా విడుదలలో జాప్యం జరిగిందెందుకు?

ఇది ద్విభాషా చిత్రం. తెలుగు, తమిళంలో రూపొందింది. సినిమా మొత్తం 43 రోజుల్లో పూర్తయింది. ఒక రోజైతే ఏకంగా 13 సీన్లు తీశాం. గురువు తేజగారి శిష్యరికంలో ఫాస్ట్‌గా తీయడం నేర్చుకున్నా. తెలుగు వెర్షన్ పూర్తయిన తర్వాత తమిళ పార్ట్‌పై దృష్టి పెట్టాం. అలాగే బిజినెస్ ప్రాబ్లమ్స్ వల్ల కూడా విడుదలలో ఆలస్యం జరిగింది.

*



బీట్‌రూట్ హల్వా

కావలసినవి

బీట్‌రూట్ దుంపలు - పావు కిలో,
పంచదార - పావు కిలో
నెయ్యి - పావు కిలో, పాలు - అర కప్పు
యాలకులు - 10, పచ్చ కర్పూరం - కొంచెం
జీడిపప్పు - 1టేబుల్ స్పూన్
కిస్‌మిస్ - 1టేబుల్ స్పూన్

బీట్‌రూట్ దుంపలను చెక్కు తీసి సన్నగా కోరాలి. మూకుడులో కొద్దిగా నెయ్యి వేసి కాగనివ్వాలి. తర్వాత మంట తగ్గించి సన్నని సెగ మీద బీట్‌రూట్ కోరును వేసి పచ్చి వాసన పోయేంత వరకు వేయించాలి. వేగిన తర్వాత పాలు పోసి అందులో బాగా ఉడకనివ్వాలి. తర్వాత పంచదార వేసి అది కరిగే వరకూ కలియబెడుతూ ఉండాలి. ఈ మొత్తం బాగా ఉడికిన తర్వాత మిగిలిన నెయ్యి వేసి కలతిప్పాలి. ముద్దలా అయ్యేంతవరకూ తిప్పుతూ ఉండాలి. స్టౌ మీద నుండి దించే ముందు వేయించి పెట్టుకున్న జీడిపప్పు, కిస్‌మిస్, యాలుకపొడి, పచ్చ కర్పూరం వేసి బాగా కలిపితే చాలు. బీట్‌రూట్ హల్వా రెడీ. దీన్న చల్లారిన తర్వాత తింటే చాలా రుచిగా ఉంటుంది.

మటన్ పెప్పర్ ఫ్రై

కావలసినవి

మాంసం - అర కిలో
నూనె -100 గ్రాములు
వెల్లుల్లి రెబ్బలు - నాలుగు
మిరియాల పొడి - నాలుగు స్పూన్లు
అల్లం - చిన్న ముక్క
ఉప్పు - సరిపడా
పసుపు - కొంచెం

అల్లం, వెల్లుల్లి, సరిపడా ఉప్పు వేసి ఈ మొత్తాన్ని మెత్తగా నూరి ముద్దగా చేసుకోవాలి. మెత్తని మాంసాన్ని చిన్న చిన్న ముక్కలుగా కోసుకోవాలి. చిన్నగా కోసుకున్న మాంసం ముక్కలకు అల్లం, వెల్లుల్లి ముద్దను కొంచెం పసుపును కలిపి మాంసంముక్కలకు బాగా పట్టించాలి. ఒక బాండీలో నూనె వేసి బాగా కాగిన తర్వాత అల్లం, వెల్లుల్లి కలిపిన మాంసం ముక్కల్ని అందులో వేసి మూతపెట్టి మగ్గనివ్వాలి. ఎర్రగా వేగిన తర్వాత మిరియాల పొడి చల్లి కొంచెం ఆగి దింపాలి.







సగ్గు పకోడి

కావలసినవి

సగ్గుబియ్యం - 200 గ్రాములు, సెనగపిండి - 2 టీ స్పూన్లు
పెరుగు - 2 కప్పులు, ఉల్లిపాయలు - 4
ఉప్పు - 1టీ స్పూను, తినే షోడా - చిటికెడు
అల్లం - చిన్న ముక్క, పచ్చిమిర్చి - 10
నెయ్యి లేక డాల్డా - 2 టీ స్పూన్లు
నూనె - వేయించడానికి సరిపడా

సగ్గుబియ్యం నేతిలో లేదా డాల్డాలో వేయించాలి. సన్నని సెగమీద వేయించకపోతే సగ్గుబియ్యం మాడిపోయే ప్రమాదం ఉంది. దోరగా వేగిన సగ్గుబియ్యాన్ని పెరుగులో నానబెట్టాలి. దానిని పిసికిగానీ, రుబ్బిగానీ ముద్దగా చేయాలి. ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, అల్లం సన్నగా తరిగి సెనగపిండి, ఉప్పు, కొంచెం నెయ్యి, తినే షోడా వేసి బాగా కలపాలి. దీనిని గోలీలంత ఉండలుగా కానీ, విడివిడిగా కానీ కాగిన నూనెలో వేయించాలి. ఇవి వేడివేడిగా తింటే చాలా బావుంటాయి.

బచ్చలికూర - చింతకాయ

కావలసినవి

బచ్చలికూర - 1 చిన్న కట్ట, పచ్చి చింతకాయలు - 100 గ్రాములు
పచ్చి మిరపకాయలు - 4, పసుపు - చిటికెడు
ఉప్పు - తగినంత, నూనె - 50 గ్రాములు
ఆవాలు - పావు స్పూను, వెల్లుల్లి - 4 రెబ్బలు
జీలకర్ర - పావు స్పూను, ఎండుమిర్చి - 4
ఇంగువ - చిటికెడు, కరివేపాకు - 2 రెమ్మలు, కారం - 1 చెంచా

ముందుగా బచ్చలికూర, చింతకాయలు నీళ్లలో కడిగి శుభ్రం చేసుకోవాలి. బచ్చలికూర సన్నగా కోసుకోవాలి. స్టవ్ మీద బాండీ వుంచి కొంచెం నూనె పోసి కాగాక, కోసి ఉంచుకున్న బచ్చలి కూర, చిటికెడు పసుపు వేసి కూర మగ్గిన తర్వాత, కడిగి ఉంచుకున్న పచ్చి చింతకాయలు, పచ్చి మిరపకాయలు వేసి కొంచెం నీళ్లు చిలకరించి సరిపడా ఉప్పు కూడా వేసి మూత పెట్టాలి. పది నిమిషాల్లో కూరతో పాటు చింతకాయలు కూడా మగ్గిపోతాయి. చింతకాయలు మగ్గిన తర్వాత బాండీ దించి ఆరిన తర్వాత కారం కలపాలి. చల్లారిన ఈ మిశ్రమాన్ని మిక్సీలోగానీ, రోట్లోగానీ వేసి మెత్తగా రుబ్బుకోవాలి. స్టౌమీద బాండీ ఉంచి కొంచెం నూనెపోసి కగాక, ఎండు మిరకకాయలు, ఇంగువ, వెల్లుల్లి, ఆవాలు, జీలకర్ర, కరివేపాకు వేసి తిరగమోత పెడితే కమ్మగా ఉంటుంది. నూనె కొంచెం ఎక్కువ వేసి తాలింపు పెడితే ఇది ఊరగాయలా కూడా ఒక వారం రోజులు నిల్వ ఉంటుంది. సంవత్సరానికి ఒక్కసారైనా ఈ కూర తింటే ఆరోగ్యానికి మంచిదని పెద్దలు చెపుతారు. *

ఆరు తేడాలు ఏవోచ్



ఎన్ని పక్షులున్నాయి?

నేస్తాలూ... ఈ గజిబిజి గీతల్లో ఏడు పక్షులు దాక్కున్నాయర్రా. మీరు వాటిని జాగ్రత్తగా గుర్తించి రంగులు అద్దాలి. మరి ఆలస్యం ఎందుకంట. పెన్నో పెన్సిలో తీసుకొని చకచకా సున్నా చుట్టేయండీ... తర్వాత రంగులద్దండే.

దేని ముక్క ఏదబ్బా...

హేయ్ ఈ డ్రాగన్‌కి అప్పడాలంటే చాలా ఇష్టం. వాటిని టపటపామని మధ్యకు విరవడమంటే మరీ ఇష్టం. కాకపోతే ఇది చాలా మంచి డ్రాగన్. అందుకని విరిచిన ముక్కలను మళ్లీ అతికిస్తుందికూడా. సరే...ఇక్కడ అది విరిచిన అప్పడాలు వున్నాయి. మీరేం చేస్తారంటే డ్రాగన్‌లా చక్కగా అప్పడాలను అతికించండి. అంటే ఏ రెండు ముక్కలను కలిపితే అప్పడం తయారవుతుందో చెప్పాలి.



(జవాబు: ఎ-3, బి-1, సి-4, డి-5, ఇ-2)

దారి ఏదో చెప్మా

ఈ బుడ్డోడి ఇల్లు అదేనర్రా ఇగ్లూ బావుందికదూ. కాకపోతే వాడు పాపం ఇంటి దారి మర్చిపోయాడు. మీరు కాస్త సాయం చేస్తారేమోనని ఆశగా ఎదురుచూస్తున్నాడు.

సరిగ్గా రాయాలి మరి

బుజ్జాయిలూ... ఇవాళ మీకు ఓ తమాషా పరీక్ష పెడుతున్నాం. అదేంటనుకున్నారు. ఈ బొమ్మను బాగా పరీక్షగా చూడండి. అందులో వున్న ఆరింటి పేర్లను గజిబిజిగా ఇస్తున్నాం. మీరు వాటిని సరిచేసి రాయాలి. ఇంతకీ అవేంటంటే...

1) OCUHC , 2) ORONPCP, 3) PHERSOURE, 4) MTEORE, 5) ESAWRNPEP, 6) SEAHTUMC



(జవాబు:) 1.) Couch, 2.) Popcorn, 3.) Superhero, 4.) Remote, 5.) Newspaper, Mustache.

ఏవి ఎక్కడున్నాయో...

పిడుగులూ... ఈ బొమ్మలో కొన్ని తినుబండారాలు, వస్తువులు, ప్రాణులు వున్నాయర్రా. మీరు వాటిని కనిపెట్టలేరని ఆర్టిస్ట్ అంకుల్ అంటున్నారు. కాదు మా పిల్లలు చాకులు. చిటికెలో కనిపెట్టాస్తారు అని మేమన్నాం. మరి మీరు మా మాట నిలబెడతారని ఆశిస్తున్నాం. ఇంతకీ మీరు గుర్తించాల్సినవి ఏంటంటే...**గోల్ఫ్ ఆడే కర్ర, కత్తెర, టోపీ, సాక్సు, కేకు ముక్క, ఎలుక, ఐస్‌క్రీమ్, బూర, చందమామ, చేప, టీ కప్పు, పిజా ముక్క..ఓకేనా!**

చుక్కలు కలిపేస్తే పోలా

ఒకేలా వున్నదెవరోచ్

ఈ బొమ్మలో నలుగురు పిల్లలూ ఒకేలా వున్నారు కదూ. కాకపోతే కొద్దిపాటి తేడాలున్నాయి. మీ పనేంటంటే... ఒకేలా వున్న ఇద్దరిని కనిపెట్టాలి.

అంజన.కె

వింత వేడుకలు

పండుగలు...వేడుకలు...ఉత్సవాలు...పేరేదైనా వీటిని ఇష్టపడని వారుండరు. చిన్నా పెద్దా పట్టలేని ఆనందోత్సాహాలతో పాల్గొనే సందర్భాలవి. కానీ మనకు తెలిసిన పండుగలు వేరు. ఇప్పుడు చెప్పకోబోయే వేడుకలు వేరు. అసలు వినడానికే చాలా తమాషాగా...ఆశ్చర్యంగా వుంటుంది. మన ముందర తల పగిలిపోయేంతటి సమస్యలు ఎన్ని వున్నాసరే... ఆ వేడుకల్లో పాల్గొంటే ... వాటన్నిటినీ మర్చిపోయి మనసారా హాయిగా నవ్వాల్సిందే. అంతేకాకుండా చిన్ననాటి మిత్రులతో, ఇరుగుపొరుగుతో ఖుషీ ఖుషీగా గడిపే అవకాశం లభించేదీ అప్పుడే. వెలకట్టలేని వినోదాన్ని, ఆనందాన్ని సొంతం చేసుకునేదీ అప్పడే. నమ్మశక్యంగా లేదుకదూ. ఐతే మీరూ మా వెంట రండి. ఈ అనంత విశ్వంలో ఎక్కడెక్కడో ముక్కలు చెక్కలుగా పడున్న దేశాలకు...ప్రాంతాలకు తీసుకెళతాం. అలాంటి వేడుకలు పరిచయం చేస్తాం. మరి రెడీనా మీరు!

ఎప్పుడైనా తినేవాటితో ఆడుతుంటే పెద్దవాళ్లు ఏమంటారో గుర్తు తెచ్చుకోండి! 'అలా తినేవాటితో ఆడకూడదని ఎన్ని సార్లు చెప్పాలి?' అని. అలా ఎన్ని వందల సార్లు చెప్పించుకుంటామో లెక్కలేదు. కానీ స్పెయిన్‌లో టమోటాలతో ఆడుకోవడమే కాదండీ. ఏకంగా కొట్టుకుంటారు. పోతే పోయాయి బోడి టమోటాలు కేజీ నలభైరూపాయలే కదా! అని సరిపుచ్చుకున్నా...ఇటలీలో ఏకంగా నారింజ పళ్లతో తన్నుకుంటారు. 'ఇదేంట్రా బాబూ' అనుకుంటున్నారా! థాయ్‌లాండ్‌లో అయితే ఏకంగా కోతులకు రకరకాల ఫలాలతో విందు ఇస్తారు. మరో తమాషా ఏంటంటే...ఇంగ్లండ్‌లో పెద్ద జున్ను ముక్కను ఎత్తైన కొండ మీదనుంచి వదులుతారు. దాని వెంట బోలెడంతమంది గొర్రెల మందలా పడుతూ లేస్తూ...పరుగెడుతూ...మోకాళ్లచిప్పలు పగలకొట్టుకుంటూ... పట్టుకోవాలని చూస్తారు. మరో తమాషా ఏంటంటే...వాయవ్య మిచిగాన్‌లో ...చెర్రీ పండును నోట్లో పెట్టుకుని దూ...రం...గా పడేలా ఊయాలి. గెల్చినవారికి బహుమతి మాత్రం భారీగానే వుంటుంది. 'ఏంటి అన్ని వేడుకలూ తిండికి సంబంధించినవే. వేరేవి లేవా?!' అనుకోకండి. అవీ వున్నాయ్...కాకపోతే అన్నీ మొదలే చెప్పేస్తే మజా ఏముంటుంది చెప్పండి. కొద్దిగా పేజీలు తిరగేయాల్సివుంటుంది. మరి విషయంలోకి వెంటనే వెళ్లిపోదామా!

టమోటాలతో ... డిష్యుం...డిష్యుం...

ఆగస్టు నెలలో స్పెయిన్‌లో అత్యంత ఉత్సాహభరితంగా జరిగే ఉత్సవం 'టమాటినా'. ఈ టమోటా ఫైటింగ్ దాదాపు గంటసేపు సాగుతుంది. టన్నులకొద్దీ టమోటాలను ఒకరిమీద ఒకరు విసురుకుంటారు. ఇందులో ప్రపంచ నలుమూలల నుంచి విచ్చేసిన వేలాదిమంది టూరిస్టులు పాల్గొంటారు. అసలు ప్రత్యేకత ఏంటంటే...ఈ టమోటా ఫైటింగ్ మొదలవ్వాలంటే... ఒక కండిషన్ వుంది. అక్కడ రెండంతస్తుల ఎత్తున్న నున్నటి స్తంభం ఒకటి వుంటుంది. దానికి గ్రీజు పూస్తారు. ఎవరో ఒకరు పైదాకా ఎక్కి అక్కడ వుంచిన పందిమాంసం ముక్కను తీసుకొచ్చేదాకా పోటీ ప్రారంభం కాదు. ఇది కూసింత కష్టమే అయినా భలే మజా వస్తుంది చూసేవాళ్లకి. ట్రక్కుల కొద్దీ టమోటాలను చేతపుచ్చుకొని కసితీరా విసురుకుంటారు. సరిగ్గా గంట సమయం అయిపోగానే ఫైట్ ముగుస్తుంది. ఇంక అంతా బునాల్ నదికెళ్లి శుభ్రం చేసుకుంటారు. టమోటా గుజ్జు అదీ

తగిలి చికాగ్గా అనిపించినా అందులోని యాసిడ్ మూలంగా వీధులు శుభ్రమవుతున్నందుకు సంతోషించేవాళ్లూ లేకపోలేదు.

నారింజ పళ్లతో ఫైట్

ప్రపంచంలోని చిన్నాపెద్దా ఆస్వాదించదగిన పండుగల్లో ఆరంజ్ ఫైట్ ఫెస్టివల్ ఒకటని చెప్పుకోవచ్చు. ఇటలీలో ఫిబ్రవరి మాసంలో చేసుకుంటారు. అయితే ఈ పండుగ జరుపుకోవడం వెనుక ఒక ఫ్లాష్‌బ్యాక్ వుందండోయ్! 12వ శతాబ్దంలో ...ఐవరాలో ఒక భూస్వామి వుండేవాడు. అతను తనకు నచ్చిన అమ్మాయిలను వివాహం చేసుకోవడానికి వారికి ఇష్టంలేకపోయినా బలవంతంగా ఈడ్చుకొచ్చేవాడు. అతగాడి మీద వున్న అసహ్యానికి చిహ్నంగా ఈ పండుగను జరుపుకుంటుంటారు. కొందరు ఆయుధాలు ధరించి సైనికుల మాదిరి తయారై ప్రత్యేక శకటాల్లో వెళుతుంటారు. అంటే వీరు జమీందారు భటులన్నమాట. వీరి మీద జనాలు నారింజ పళ్లు విసురుతుంటారు. అయితే వారేం తక్కువ తినలేదు. తమ డాలును అటూ ఇటూ తిప్పుతుండడంతో ఆ నారింజ పళ్లు మళ్లీ వచ్చి జనాల మీదే పడుతుంటాయి. ఇలా జరిగే ఈ వేడుకను చూడ్డానికి వచ్చిన టూరిస్టులు మాత్రం పళ్లనుంచి వచ్చే వాసనను మర్చిపోలేరు.

కోతుల విందు

థాయ్‌లాండ్‌లో నవంబర్ మాసంలో జరిగే ఈ విందు సందర్శకులకు కనులవిందే. లోప్‌బురిలో ఇచ్చే ఈ విందుకు రెండువేలకు పైగా వానరాలు విచ్చేస్తాయని అంటుంటారు. వీటికి ఆ సీజన్లో లభించే రకరకాల పళ్లతో భారీ విందు ఇస్తారు. సుమారు రెండు వేల కేజీల తాజా పళ్లు, కూరగాయలు, ఐస్‌క్రీము, పాలు...అవి ఆరగించడానికి ఏర్పాటు చేస్తారు. ఇంక కోతులు తమ ఇష్టానుసారం దాడిచేసి తమకు నచ్చిన వాటిని ఆరగించి మూతులు నాక్కుంటూ వెళతాయి. అయితే పిల్ల కోతులకు మాత్రం పళ్లతో చేసిన ఐస్ ముక్కలను అందిస్తారు. అవి వాటిని చీకుతూ కూర్చుంటాయి. అయితే ఇలా కోతులను సంతుష్టపరచడం ద్వారా తమకు ఆయురారోగ్యాలు, సంపద లభిస్తుందని స్థానికుల విశ్వాసం.

జున్ను ముక్క కోసం పరుగో పరుగు

కొండపైనుంచి దొర్లుతున్న ఏడు పౌండ్ల బరువున్న జున్ను ముక్కకోసం వేలాదిమంది పరుగులు తీస్తారు అదీ ఇంగ్లండ్‌లోని గ్లొస్టెస్టర్ సమీపాన. జనాలు కింద మీద పడుతూ... దొర్లుతూ...పై నుంచి కింద పడుతూ... ఎలాగైనా జున్ను ముక్కను సొంతం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ ప్రయత్నిస్తారు. దాంతో పోటీ తీవ్రత వీర లెవల్లో వుంటుందని వేరే చెప్పనవసరం లేదుకదా. అలా ఎవరైతే కొండ పై నుంచి కిందకు చేరిన జున్ను ముక్కను ముందర సొంతం చేసుకుంటారో వారు గెల్చినట్టు. ఇంతకీ వారికిచ్చే బహుమతి ఏంటనుకున్నారు. వారి చేతిలోని జున్ను ముక్కే. కాకపోతే దీన్ని సాధించడం కోసం కాళ్లు చేతులు విరగ్గొట్టుకున్నవారు కూడా లేకపోలేదు. అయితే వీక్షకులు కూడా తమ జాగ్రత్తల్లో తాము వుంటార్లెండి. కొండ కిందిభాగంలో ఎక్కడో బారులు తీరి వెర్రి వేడుకను వీక్షిస్తారన్నమాట. అయితే ఈ వేడుక పుట్టుపూర్వోత్తరాలు మాత్రం అస్పష్టంగా చెపుతారు. కొన్ని వందల సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ క్రీడను వేసవిలో జరుపుకోవడం

ఆనవాయితీ. అయితే ఈ పోటీ మాత్రం మెత్తటి జున్నుకు పేరుగాంచిన గ్లొస్టెర్‌షైర్ నడిబొడ్డున జరుగుతుంది. అయితే చిన్నారులకోసం ప్రత్యేకంగా కొన్ని పోటీలు జరుగుతాయి. కొన్ని రకాల స్వీట్లను విసిరితే పిల్లలు కేరింతలు కొడుతూ వెళ్లి వాటిని ఏరుకొస్తారు. మొత్తం మీద ఈ వేడుకలో పాల్గొన్నవారికి బోలెడంత వినోదం మాత్రం సొంతం అవుతుంది.

అబ్బో...ఎడ్ల వెంట పరుగు తీయాలా!

స్పెయిన్‌లో ప్రతి సంవత్సరం మూడు వేలకు పైగా పండుగలు జరుగుతుంటాయి. కానీ వాటన్నింటిలో ఎడ్ల పరుగు పండుగకు బోలెడంత ఆదరణ వుంది. జులై 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఏడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవం అంటే అందరికీ ఇష్టమే. ఎవరైనా ఈ పరుగులో పాల్గొనొచ్చు. దీనికి ప్రత్యేకమైన రిజిస్ట్రేషన్ అంటూ ఏముండదు. తెలుపు బట్టలు వేసుకొని మణికట్టుకు ఎరుపు బ్యాండ్, రుమాలు కట్టుకుని రంగంలోకి దిగుతారు. ఎడ్ల పరుగు ప్రారంభించడానికి చిహ్నంగా టపాసులు పేలుస్తారు. అప్పుడు ఎడ్లను వదులుతారు. ఒక ఇరుకైన సందులో ఈ తతంగం అంతా నడుస్తుంది. రంగంలోకి దూకేదంతా సహజంగానే యువకులు కాబట్టి పట్టువదలకుండా వాటిని పట్టుకొని బుల్‌రింగ్‌లోకి తీసుకెళ్లడానికి అలుపులేని ప్రయత్నం చేస్తారు. ఇదంతా రెండు మూడు నిముషాల్లో అయిపోతుంది. అయితే ఎద్దు కనుక ఆ వీధిలోంచి ...గుంపులోంచి బయటపడితే మాత్రం చాలా సమయం పడుతుంది. అయితే ఇది మనం చెప్పుకున్నంత సులువేం కాదు. ఎద్దు కూడా దాడి చేస్తాయి. గాయపరుస్తాయి. ఒక్కోసారి ప్రాణాలు కూడా పోతాయి. అన్నిటికీ సిద్ధపడే ముందుకు రావాల్సివుంటుంది.

భార్యలను మోసే భర్తలు

భరించువాడు భర్త అని పెద్దలు ఏనాడో చెప్పారు. దాన్ని ఫిన్‌లాండ్ వాసులు ఇప్పటికీ ప్రదర్శిస్తున్నారు. ఎలాగంటారా! అక్కడ ఒక చిన్నసైజు ఉత్సవం జరుగుతుంది. పోటీలో జంటగా మాత్రమే పాల్గొనాలి. భర్తలు భార్యలను మోసుకుంటూ గమ్యం చేరాలి. దారిలో హర్డిల్స్, మురికి

గుంతలు, నీటి కుంటలు కూడా వుంటాయి. అన్నిటినీ భుజానున్న భార్యతో సహా విజయవంతంగా దాటుకుంటూ వెళ్లాలి. అలా ముందర చేరిన వారికి భార్య బరువు బీరు బహుమతిగా ఇస్తారు.

చెర్రీ పండూ... చెర్రీ పండూ...ఎంత దూరం ...ఎంతెంత దూరం

మీరు ఒక చెర్రీ పండును నోట్లో పెట్టుకుని ఎంత దూరం పడేలా [illegible]? [illegible] పదడుగులా? పాతికడుగులా? ఏంటి [illegible] ఫైగా 'ఇలాంటివి కూడా వుంటాయా?' అన్నట్లు [illegible] ఈ వేడుకను జరుపుకుంటారు. [illegible] క్వాలిఫయ్యింగ్ రౌండ్ వుంటుంది. ఎంపికైన వారికి [illegible] పోటీలు జరుగుతాయి. అన్నట్టు ఈ పోటీలకు [illegible] గుర్తింపు కూడా వుంది. పోటీలో పాల్గొనే వారు తమ [illegible] చెర్రీ పండును శక్తికొద్దీ ... తుపుక్కున ఊస్తారు. అది ఎంత [illegible] దూరంలో పడితే అంత గొప్ప. ఎక్కువ దూరం పడేలా ఊసిన వారు [illegible]. నమ్మండి నమ్మకపోండి. ఇప్పటికి చెర్రీ పండును [illegible] వరల్ట్ రికార్డ్ ఎంతో తెల్సా. సరిగ్గా వంద అడుగుల నాలుగు అంగుళాలు. ఈ పోటీ అనండి...వేడుక అనండి... చూడ్డానికి వచ్చిన వారు మాత్రం బాగా ఎంజాయ్ చేస్తారు.

పిల్లల మీదగా దూకేయడమే...

అక్కడ మెత్తటి పరుపులు పరుస్తారు. చివరన దిళ్లు పెడతారు. మధ్యలో రోజుల పిల్లలను పండబెడతారు. ఇంక చూసుకోండి. భయపెట్టేలాగా విచిత్రమైన బట్టలు తొడుక్కున్న వ్యక్తి ఒకరు వచ్చి పిల్లల మీదగా అవతలికి దూకుతాడు. అదీ తల్లిదండ్రుల అనుమతితోనే అనుకోండి. కానీ ఇదంతా చెప్తుంటేనే ఒళ్లు జలదరిస్తోందికదూ. కానీ స్పెయిన్‌లో ఇదీ ఒక వేడుకలా జరుపుకుంటారంటే నమ్ముతారా! 'ఇంతకీ ఇలా ఎందుకండీ బాబూ. పొరపాటున జరగరానిది ఏదైనా జరిగితే ఆ పసిగుడ్డుల పరిస్థితి ఏంటి?' అనిపించొచ్చు. కానీ వాళ్ల విశ్వాసం ఏంటంటే... అలా చేస్తే పిల్లల్లో వున్న చెడు పోతుందట! ఇందులో పాల్గొనడానికి కొందరు వస్తే... చూడ్డానికి బోలెడంత మంది కుతూహలంగా వస్తారు.



ఫోన్ విసిరికొడతారక్కడ

అక్కడ చిన్నా పెద్దా...ఆడా మగా...అంతా ఈ పనే చేస్తారు. అందుకు మంచి బహుమతి కూడా వుంటుంది. 'అవునా! వెర్రి మొహాలు కాకపోతే... బంగారం లాంటి ఫోను నేలపాలు చేస్తారా?' అనుకోవచ్చేవరైనా. కానీ ఇది నిజం. ఫోన్ విసిరే పోటీలు కూడా జరుపుతారు. ఇంతకీ ఇదెలా వచ్చిందో చూద్దాం. ఫిన్‌లాండ్ మొబైల్ ఫోన్లకు పెట్టింది పేరు. అక్కడి వారు వీటిని బాగానే ఉపయోగిస్తారు. ఎంత బాగా అంటే కొత్త మోడల్ ఫోను మార్కెట్లోకి దిగిందంటే చాలు పాతది విసిరేసి మరీ దాన్ని సొంతం చేసుకుంటారు. మరి దూర తీరాలను దగ్గర చేసే ... చెలి అల్లంత దూరాన వున్నా చెంత వున్నట్టే గుసగుసలాడుకునే సౌకర్యం కల్పించే సాధనం మొబైల్ ఫోనే కదా. అలాంటి ఫోన్ మోడల్ పాతదైపోగానే ఏ చెరువులోనో విసిరేసే వారి సంఖ్య పెరిగింది. అందులోని బ్యాటరీ విషతుల్యం కావడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. వాటిని అరికట్టడం అధికారుల వల్ల కావడంలేదు. దాంతో బాగా ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చారు. సెల్ ఫోన్ విసిరేసే పోటీలు పెట్టాలనుకున్నారు. పెట్టారు. ఈశాన్య ఫిన్‌లాండ్‌లో 2004వ సంవత్సరం నుంచి ఈ పోటీలు జరుగుతున్నాయి. ఆడవాళ్లకు...మగవాళ్లకు...పిల్లలకు ప్రత్యేక విభాగాల వారీగా జరుగుతాయిలెండి. ఇదంతా ఎంత చెప్పినా తక్కువే. కళ్లారా చూస్తే కానీ... ఆనందం అనుభవంలోకి రాదు.

రెండు వేల కిలోల ఆలివ్ నూనె....వెయ్యిమంది మల్లయోధులు...

గత 650 సంవత్సరాలుగా... టర్కీలో ప్రతి వేసవి కాలంలో...అతి పెద్ద మల్ల యుద్ధం జరుగుతుంది. టర్కీ మగవాళ్లు తమలో అతి బలవంతుడు...అత్యంత వేగంగా కదిలేవాడు ఎవరో తెలుసుకోవడానికి ఎంతో ఉత్సుకత కనబరుస్తారు. అందుకుగాను ఒక పట్టు పడతారు. ఇందుకు ఒక చెడ్డీ వుంటే చాలు. పోటీకి ముందు రోజు గేదె చర్మంతో కుట్టిన నిక్కరును వేసుకోవాలి (ఎదుటివాడికి పట్టు చిక్కకుండా). అదీ ఆలివ్ నూనె వంటినిండా దట్టంగా పట్టించుకుని. బలిష్టమైన కాళ్లకు...శౌర్యం ఉట్టిపడే ఛాతీమీద నూనె బాగా మర్దనా చేస్తారు. తర్వాత వీపులకూ పట్టిస్తారు. ఇక చూస్కోండి రంగంలోకి దిగిన ప్రత్యర్థిని ఒడిసి పట్టుకోవడం ఎంత కష్టమో! ఊపిరి బిగబట్టి మరీ వేలాది మంది వీక్షకులు ఈ పోరును తిలకిస్తారు. విజేతకు కరతాళ ధ్వనుల ద్వారా అభినందనలు తెలుపుతారు. ఇటీవల జరిగిన పోటీలో తొలి రౌండ్‌లోనే వెయ్యిమంది ఔటయ్యారు. ఇందుకు గాను రెండు వేల కిలోల ఆలివ్ నూనెను ఉపయోగించారు.

ఇలాంటి ఉత్సవాలు...వేడుకలు...ఎన్నో వున్నాయి ఈ పుడమిమీద. మనం జరుపుకునే హోలీ కూడా దాదాపు అలాంటిదే. ఏమైనా వినోదానికి...ఆనందానికి... మార్గాలు వెతుకుతూనే వుంటాడు మానవుడు. అందుకు చిహ్నాలే ఇవన్నీ... తరచి చూస్తే కొన్నిటిలో ప్రమోదం వెనకే ప్రమాదం కూడా పొంచి వున్నట్టు కనిపిస్తుంది. అయినా మనం డోన్ట్ కేర్ కదా!

*



బామ్మ... టెన్త్ పాస్

కొంతమందిని చూస్తుంటే పట్టుదలకు ప్రతిరూపాలుగా కనిపిస్తుంటారు. ఎంతటి కష్టసాధ్యమైన పనైనా సరే తల్చుకున్నదే తడవుగా చేసేయాలనుకుంటారు. అందుకు వయసు, వైకల్యం ...ఏవీ అడ్డుకావని నిరూపిస్తుంటారు, ఆ కోవకు చెందినదే లూధియానాకు చెందిన డెబ్బై ఏళ్ల మాల్కిత్ కౌర్. వాలిపూర్ గ్రామానికి చెందిన ఈవిడకు ఐదుగురు మనవలు, మనవరాళ్లు వున్నారు. ఈ వయసువాళ్లెవరైనా సరే ఏం చేస్తారు? వాకిట్లో కుక్కిమంచం వేసుకొని కృష్ణా రామా అనుకుంటుంటారు. కానీ మనం చెప్పుకుంటున్న కేస్ అలాంటిది కాదు. ఈవిడ మనవరాలితో కలిసి పదవ తరగతి పరీక్షకు కూర్చుంది. పాసైంది. ఇది జరిగి నాలుగైదు నెలలైందిలే. అసలు విషయానికొస్తే... బామ్మ సరిగ్గా 60 సంవత్సరాల క్రితం మూడవ తరగతి వరకు మాత్రమే చదివింది. ఇప్పుడు మాత్రం పదహారేళ్ల మనవరాలితో కలిసి టెన్త్ పాసైంది. ముసలావిడకేం పనీపాటా లేదా ఏంటి? అనిపించొచ్చు మనలో కొందరికి. కానీ ఆవిడేమంటుందంటే..."చదువుకోవడానికి వయసుతో సంబంధం లేదని నిరూపించడానికే ఈ ముసలితనంలో కూడా పరీక్షలు రాశాను. పాసయ్యాను" అని. ఈవిడ విజయం వెనుక వున్న హ్యాండ్ మాత్రం మనవరాలిదే. వీరిద్దరూ మంచి స్నేహితుల్లా ...కలిసి ట్యూషన్‌కెళ్లేవారు. మనవరాలే బామ్మకు తెలీనివి...అర్థంకానివి చెప్పేది. ఇంతకీ బామ్మగారి పెనిమిటి ఏమంటారంటే.."నాకు చాలా గర్వంగా వుంది. ఎందుకంటే...మా పిల్లలను...వాళ్ల పిల్లలను స్కూటర్‌మీద ట్యూషన్లకు, స్కూళ్లకు తీసుకెళ్లేవాడిని. అప్పుడు బామ్మ చాలా కష్టపడి వాళ్లకు కావాల్సిన ఏర్పాట్లు చేసేది. అలాంటిది ఇప్పుడు బామ్మను ట్యూషన్‌కి స్కూటర్ మీద తీసుకెళ్లాను..." అని. మొత్తానికి బామ్మగారు ఇప్పుడా గ్రామంలో మంచి రోల్ మోడల్‌గా నిలిచింది. పదవ తరగతి పాసయిన ఉత్సాహంతో చదువు కొనసాగించాలనుకుంటోందీ బామ్మ. బెస్టాఫ్ లక్ చెప్దామే!

సియామీ కవల చేపలు

సియామీ కవలలనగానే మీకు వీణ-వాణి మదిలో మెదిలివుంటారు. అవునా! ఇవిగో ఈ బొమ్మలో కనిపిస్తున్న చేపలు కూడా సియామీ కవలలే. వీటి పొట్ట భాగం కలిసి వుంటుంది. ఇంక ఎక్కడికెళ్లినా అలా జంటగా వెళ్లాల్సిందే. తమాషా ఏంటంటే.... పెద్ద చేప పొట్ట దగ్గర అతుక్కున్న తన సోదర చేపను ప్రమాదాలనుంచి కాపాడుతుంటుంది. ఇంకా...ఆహారం సంపాదించుకోవడానికి బాగా సాయం చేస్తుంటుంది.



సాధారణంగా ఇలా పుట్టిన సియామీ చేపలు కొద్ది కాలానికే చనిపోతుంటాయి. కానీ ఇవి మాత్రం ఎనిమిది నెలల వయసులో కూడా ఆరోగ్యంగా... చలాకీగా వున్నాయి. ఇంతకీ ఇవి ఎక్కడ పుట్టాయనేగా మీ డౌటు! థాయ్‌ల్యాండ్‌లో. ఇంకా కరెక్ట్‌గా చెప్పాలంటే బ్యాంకాక్ అక్వేరియమ్‌లో.

-కె.చరిత

పెళ్లిళ్లు జరక్కపోవడానికి లక్షాతొంభై కారణాలు వినివుంటారు. చూసివుంటారు. కానీ ఎక్కడైనా కరెంట్ లేక వివాహాలు కాకపోవడం గమనించారా! ఉత్తరప్రదేశ్‌లోని అన్మోల్‌పూర్ గ్రామంలో మగవాళ్ల దయనీయ స్థితి ఇది. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోకి 20 కిలోమీటర్ల దూరంలో వున్న ఈ గ్రామానికి కరెంట్ కొరత వుంది. దాంతో ఈ గ్రామానికి చెందిన అబ్బాయిలకు తమ అమ్మాయిలను ఇవ్వడానికి ఎవరూ ఇష్టపడడంలేదు. మొదట సంబంధాలు వస్తున్నాయికానీ... తీరా ఊళ్లో కరెంట్ లేదని తెలిసే సరికి పెళ్లివారు మారుమాట్లాడకుండా వెనుతిరిగిపోతున్నారు. ఇక ఈ గ్రామంలోనే వుంటే తను జీవితాంతం బ్రహ్మచారిగానే వుండిపోవాల్సి వస్తుందని పోస్టుగ్రాడ్యుయేట్ అవస్తి తెగ బాధపడిపోతున్నాడు. 75 శాతం యువకులు ఇంకా తమ కలల రాకుమారికోసం ఎదురుచూస్తున్నారంటేనే సమస్య ఎంత తీవ్రంగా వుందో మీరే అర్థంచేసుకోవాలిమరి.

కరెంట్ రాదు... పెళ్లి కాదు

పొద్దునెప్పుడో ఇంట్లోంచి బయటపడ్డాం. మధ్యాహ్నమైంది. ఆత్మారాముడు గోలపెడుతుంటాడు. అప్పుడు ఏమనిపిస్తుంది. హోటల్‌కెళ్లి ఏదైనా లాగించాలనిపిస్తుంది. వెళతారు. అక్కడ మీరు ఆర్డర్ చేసిన వాటిని వెయిటర్ తీసుకొచ్చి మీ ముందర వుంచుతాడు. కానీ జపాన్‌లో ఓ హోటల్లో అలా కాదు. ఎంచక్కా మీరు ఆర్డర్ చేసిన వాటిని రెండు కోతులు చకచకా తెచ్చి మీ ముందుంచుతాయి. కస్టమర్లు చాలా సంతోషంగా వాటిని ఆరగిస్తారు. పైగా ఎవరైనా కస్టమర్ రెస్టారెంట్లో కాలు పెట్టిన వెంటనే చేతులు కడుక్కుని తుడచుకోవడానికి టవల్ కూడా ఇస్తాయివి. కేవలం ఈ కోతులు చేసే పనులు చూడ్డానికే కూడా కొందరు కస్టమర్లు వస్తుంటారట. "ఏమైనా కోతుల తెలివిని మాత్రం మెచ్చుకోవాల్సిందే. మనం ఏది ఆర్డర్ చేస్తామో సరిగ్గా దాన్నే తెచ్చిస్తాయి..." అంటాడో కస్టమర్. ఇవి సరిగ్గా రెండేళ్లబట్టి ఈ రెస్టారెంట్లో పనిచేస్తున్నాయి. వీటికి టిప్పుగా మాత్రం సోయాబీన్ గింజలు, వేరుశనగపప్పు ఇస్తుంటారు. మరి కోతులతో పని చేయించుకోవడం నేరం కదా. అధికారులు ఎలా చూస్తుండిపోయారు? అనిపించొచ్చు. అధికారుల అనుమతి తోనే ఈ పని నడుస్తోంది. వారు అప్పుడప్పుడు వచ్చి వీటిని చెక్ చేసుకెళుతుంటారు. యజమానులు వీటిని ఏమైనా బాధపెడుతున్నారా? సక్రమంగా చూసుకుంటున్నారా? అని. అన్నట్టు ఇవి రోజుకి పని చేసేది రెండు గంటలే. ఆ తర్వాత రెస్ట్ తీసుకుంటాయి.

మంకెన్న మంచి వెయిటర్

తెర

రాజకీయ అధ్యయనానికి దిశా నిర్దేశం

రాజ్యాంగ సమస్యలపై ప్రకాశ్ కరత్ రాసిన వ్యాసాలు ఈ పుస్తకంలో చాలా కీలకమైనవి. ఏదైనా రాజ్యాంగ సమస్య లేదా కొత్త ప్రతిపాదన ముందుకు వచ్చినపుడు దాన్ని అధ్యయనం చేసి ఆచరాణాత్మక పరిష్కారాలు సూచించడం, పరిశీలనలు అందించడం ప్రకాశ్ కరత్ ప్రత్యేకత. ఈ కాలంలో బిజెపి రాజ్యాంగ సమీక్ష ప్రహసనంతో పాటు ఇంకా ఇలాటి అనేక ప్రశ్నలు ముందుకు వచ్చాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో న్యాయస్థానాల ప్రజాతంత్ర వ్యతిరేక తీర్పులు కూడా వున్నాయి. ఉదాహరణకు బంద్‌లను నిషేధిస్తూ వచ్చిన తీర్పు, ఉద్యోగుల తొలగింపుపై తీర్పు వంటివి. వీటిని రచయిత వర్గ దృష్టితో విశ్లేషించి న్యాయవ్యవస్థ నిజస్వభావాన్ని నిగ్గు తేల్చారు. శాసననిర్మాణంలో వర్గ పక్షపాతం అన్న వ్యాసం వాటిలో చాలా ముఖ్యమైనది.



దేశ రాజకీయాలలో ఒక ముఖ్య పాత్ర పోషిస్తున్న సిపిఎం జాతీయ అంతర్జాతీయ పరిణామాలన్నిటిపైనా స్పష్టమైన వైఖరి ప్రకటిస్తుంటుంది. అనేక సార్లు కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటుపై ప్రత్యక్ష ప్రభావం చూపించడమే కాదు, మూడు రాష్ట్రాలలో వామపక్ష ప్రభుత్వాలకు ఆధ్వర్యం వహిస్తున్నది. సిపిఎం, వామపక్షాల సంఖ్యాబలాన్ని బట్టి మాత్రమే కాక వాటి విధాన స్పష్టతను బట్టి అనేకమంది గౌరవ ప్రపత్తులు ప్రదర్శిస్తుంటారు. అంతర్జాతీయంగా సోషలిజం దెబ్బతిన్న తర్వాత కూడా ఈ దేశంలో పునాదులు కాపాడుకున్న శక్తిగా సిపిఎంకు ఒక ప్రత్యేక స్థానం లభిస్తున్నది. ఈ కారణంగానే ఏ సందర్భం వచ్చినా సిపిఎం ఏం చెబుతుందని పరిశీలకులూ, పార్టీలూ, ప్రభుత్వాలు కూడా పరిగణనలోకి తీసుకోక తప్పడం లేదు. దానికి అనుకూలంగానో ప్రతికూలంగానో ప్రతిస్పందించకా తప్పడం లేదు. అణు ఒప్పందం తర్వాత యుపిఎ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు చేసిన తర్వాత కూడా సిపిఎం తన స్థానాన్ని కాపాడుకోగలిగిందంటే ఇదే కారణం. అలాంటి సిపిఎం ప్రధాన కార్యదర్శి, నిరంతర అధ్యయనశీలి ప్రకాశ్ కరత్ గత పదేళ్ల కాలంలో రాసిన ముఖ్యమైన రాజకీయ వ్యాసాల సంకలనమే "పాలిటిక్స్ అండ్ పాలసీస్" (రాజకీయాలు-విధానాలు) అనే ఈ పుస్తకం.

ఈ పుస్తకం మొత్తం ఏడు భాగాలుగా వుంది. అధికారంలో వున్న కాంగ్రెస్-యుపిఎ ప్రభుత్వ విధానాల విశ్లేషణతో మొదలవుతుంది. యుపిఎ ప్రభుత్వ ఏర్పాటు అనంతరం రెండేళ్లకు తొలిసారిగా జరిగిన ఏఐసిసి సమావేశ నిర్ణయాల పరిశీలన వ్యాసం మొదటిది. మిశ్రమ ప్రభుత్వ నిర్వహణలో కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరులో లోపాలను ఎత్తిచూపడంతో పాటు మతతత్వం పట్ల వుండాల్సిన అప్రమత్తత కొరవడిందనే విమర్శ కూడా చేశారు. అన్నిటినీ మించి విదేశాంగ విధానంలో అమెరికా సామ్రాజ్యవాదం పట్ల మొగ్గును సరిదిద్దలేకపోవడాన్ని ప్రధాన తప్పిదంగా పేర్కొన్నారు. ఇదే భాగంలో యుపిఎ ప్రభుత్వాన్ని బలపర్చేందుకు దారి తీసిన పరిస్థితులను వివరించే వ్యాసం కూడా వుంది. ఆ పరిస్థితులు మారగానే దాన్ని వ్యతిరేకించడం అనివార్యమైందనీ తెలుస్తుంది.

ఈ వ్యాసాలలో ఎక్కువ భాగం బిజెపి ఎన్‌డిఎ కూటమి అధికారంలో వున్నప్పుడు రాసినవి. సహజంగానే అవి ఎక్కువ పేజీలు ఆక్రమించాయి. దేశ రాజకీయాలకు సంబంధించినంత వరకూ బిజెపి ప్రమాదాన్ని అడ్డుకోవడం ప్రధానంగా భావించే వామపక్షాల వైఖరికి ప్రాతిపదిక ఏమిటో ఆ వ్యాసాలు స్పష్టం చేస్తాయి. 2002లో గుజరాత్ ఎన్నికల ఫలితాల తర్వాత బిజెపి మతతత్వానికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడవలసిన అవసరాన్ని నొక్కి చెప్పే వ్యాసంతో ఈ భాగం మొదలవుతుంది. బిజెపి ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత 2006లో లక్నోలో జరిగిన సమావేశంలో ఆరెస్సెస్ ఆధిపత్యం ప్రస్ఫుటమైన తీరు, విలక్షణమైనదిగా చెప్పుకునే ఆ పార్టీ ఎంపిలు ప్రశ్నల కోసం ముడుపుల కుంభకోణంలో చిక్కుకు పోయిన వికృతంపై వారి స్పందన వగైరాలను కూడా పరిశీలించారు.

వాజ్‌పేయి ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు అనుసరించిన వినాశకర విధానాలపై విమర్శనాత్మకమైన పలు వ్యాసాలున్నాయి. అప్పటి సందర్భానికి తగినట్టు రాయడమే కాక మొత్తంగా బిజెపి మతతత్వ భూమికను దాని ఫలితమైన అప్రజాస్వామిక నిరంకుశ పోకడల మూలాలనూ ఇవి సాకల్యంగా తెలియజేస్తాయి. 1998 మే 13న వాజ్‌పేయి ప్రభుత్వం పోఖ్రాన్‌లో అణుబాంబు పరీక్ష జరపడం వారి దీర్ఘకాలిక కాంక్షకు పరాకాష్ట. ఎందుకంటే ఆ మతతత్వ పార్టీ సిద్ధాంతంలో ఆయుధోన్మాదం కూడా అవిభాజ్య భాగం అని నిరూపించారు. ఈ భాగంతో పాటు 'బిజెపి సామ్రాజ్యవాదం' అనే మరో ప్రత్యేక భాగం కూడా వుంది. ఈ రెండిటిలోని వ్యాసాలు అమెరికా సామ్రాజ్యవాదంతో బిజెపి బ్రహ్మముడిని విదితం చేస్తాయి. అణు బాంబు పరీక్ష ద్వారా బిజెపి ప్రమాదకర వారసత్వాన్ని అందించిందని ఆయన విమర్శిస్తారు. అలాగే అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికై అర్రులు చాచిన వైనాన్ని విశ్లేషిస్తారు. అణు విధానం స్వతంత్రంగానూ శాంతి కాముకంగానూ వుండాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. ఆ ప్రభుత్వ నిర్వాకాల వల్ల దేశానికి వాటిల్లిన నష్టాన్ని గుర్తు చేశారు.

రాజ్యాంగ సమీక్ష పేరుతో బిజెపి సాగించిన రాజకీయ కసరత్తు దాని నిరంకుశ స్వభావానికి అనుగుణమైనదేనంటారు. ఆ పేరుతో అద్వానీ వంటి వారు అధ్యక్ష పాలన ప్రతిపాదన ముందుకు తేవడంలోని అపాయాన్ని కూడా ఎత్తిచూపించారు. దీంతోపాటుగానే ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో బయటపడిన కుంభకోణాలను సవివరంగా ప్రస్తావించే వ్యాసాలున్నాయి.

రాజ్యాంగ సమస్యలపై ప్రకాశ్ కరత్

రాసిన వ్యాసాలు ఈ పుస్తకంలో చాలా కీలకమైనవి. మామూలుగానే ఆయన ఏదైనా రాజ్యాంగ సమస్య లేదా కొత్త సమస్య ముందుకు వచ్చినపుడు దాన్ని అధ్యయనం చేసి ఆచరాణత్మక పరిష్కారాలు సూచించడం, పరిశీలనలు అందించడం ప్రకాశ్ కరత్ ప్రత్యేకత. ఈ కాలంలో బిజెపి రాజ్యాంగ సమీక్ష ప్రహసనంతో పాటు ఇంకా ఇలాంటి అనేక ప్రశ్నలు ముందుకు వచ్చాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో న్యాయస్థానాల ప్రజాతంత్ర వ్యతిరేక తీర్పులు కూడా వున్నాయి. ఉదాహరణకు బందలను నిషేధిస్తూ వచ్చిన తీర్పు, ఉద్యోగుల తొలగింపుపై తీర్పు వంటివి. వీటిని రచయిత వర్గ దృష్టితో విశ్లేషించి న్యాయవ్యవస్థ నిజస్వభావాన్ని నిగ్గు తేల్చారు. "శాసననిర్మాణంలో వర్గ పక్షపాతం" అన్న వ్యాసం వాటిలో చాలా ముఖ్యమైనది. అలాగే భాషా రాష్ట్రాలను విభజించాలంటూ వస్తున్న రాజకీయ వత్తిళ్ల పూర్వాపరాలను దాని పర్యవసానాలను కూడా ఆయన మరో వ్యాసంలో తెలియజేశారు. స్వాతంత్ర్య పోరాట కాలంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధనకై జరిగిన పోరాటం ప్రజాస్వామికమైంది. కాని తర్వాతి కాలంలో పాలక వర్గాలు వాటి స్వార్థ ప్రయోజనాల కోసం రకరకాలుగా విభజన డిమాండ్లు తీసుకొచ్చాయి. చారిత్రికంగా కొన్ని ప్రాంతాలు వెనకబడి వున్నాయనే పేరిట వస్తున్న ఈ డిమాండ్లు వాస్తవంలో ప్రపంచమంతటా అభివృద్ధి నిరోధక శక్తులు లేవనెత్తుతున్న వేర్పాటువాద ధోరణులకు భిన్నమైనవేమీ కాదు. చిన్న రాష్ట్రాల పేరిట బిజెపి కూడా వీటిని ఎగదోసి మూడు రాష్ట్రాల ఏర్పాటుకు బిల్లు తెచ్చింది. వాస్తవంలో ఆ మూడు రాష్ట్రాలలో వెనకబడిన ప్రాంతాలకు నిర్దిష్టమైన చరిత్ర, సమస్యలు వున్నాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోకుండా చిన్న రాష్ట్రాల సిద్ధాంతాన్ని తేవడం అంటే అది బిజెపి చెప్పే ఏకపక్ష జాతీయ వాదానికే బలం చేకూర్చుతుంది. ఈ రాష్ట్రాల ఏర్పాటు వెనకబడిన ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలలో గాని, ఆదాయవనరులలో గాని పెరుగుదల వుండదు సరికదా ఇతరేతర పెత్తందార్ల ప్రాబల్యం పెరుగుతుందని ప్రకాశ్ కరత్ స్పష్టీకరించారు. ఆయన ఈ వ్యాసం 2000 సంవత్సరంలో రాశారు. ఈ ఎనిమిదేళ్ల అనుభవాన్ని చూస్తే ఆయన చెప్పింది ఎంత నిజమో అర్థమవుతుంది. వెనకబాటు తనం పోవాలంటే అన్ని ప్రాంతాల తరగతుల ప్రజల పోరాటాలను పెంపొందించాలన్న ఆయన సూచన ఎప్పటికీ శిరోధార్యమే. రాష్ట్రాల హక్కులను రక్షించి ఫెడరల్ వ్యవస్థను పటిష్టం చేసుకోవలసిన అవసరం ఒకవైపున వుంది. అందుకు బదులు అసలు భాషా రాష్ట్రాల ప్రాతిపదికనే దెబ్బతీసేట్టయితే కేంద్రం పెత్తనం పెరగడం తప్ప రాష్ట్రాలకు వొరిగేది శూన్యం అని ఆయన హెచ్చరిస్తారు.

రాష్ట్రాల హక్కులను రక్షించుకోవడానికి సంబంధించిన మరో సమగ్ర వ్యాసం కూడా ఇచ్చారు. ఇప్పుడు బిజెపి నేతలు అదేపనిగా అడుగుతున్న పోటా చట్టం ప్రమాదకర స్వరూపాన్ని ఎత్తి చూపుతూ దాన్ని వెంటనే రద్దు చేయాలని రాసిన వ్యాసం కూడా వుంది. అలాగే ఎన్నికల సంఘం అనుచిత పోకడలపై కూడా రాజ్యాంగ నిబంధనలను ఉటంకిస్తూ పరిశీలన చేశారు. రాజకీయ పార్టీల పని విధానంలో న్యాయ స్థానాల అనుచిత జోక్యాన్ని ఎండగట్టారు. బందులు, హర్తాళ్లపై నిషేధాన్ని ఆమోదించని పార్టీలన్నిటికీ గుర్తింపు రద్దు చేయాలని ఎన్నికల కమీషన్ చేసిన ప్రతిపాదనపై ఆయన తీవ్రంగా స్పందించారు. రాజకీయ స్థిరత్వం అంటూ బిజెపి చేస్తున్న ప్రతిపాదనలు, కొందరు మేధావులు అందుకు వంత పాడుతున్న తీరు రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధమని విమర్శించారు.

సిద్ధాంత విభాగంలో సోషలిజం, తృతీయ ప్రత్యామ్నాయం, పశ్చిమ బెంగాల్ వామపక్ష ఫ్రంట్ అనుభవాలు, తాజా పర్చిన సిపిఎం కార్యక్రమం వగైరాలను సుబోధకంగా సమగ్రంగా అందించారు. బెంగాల్ వామపక్ష ప్రభుత్వ భూ విధానంపై నిర్హేతుక దాడిని నిరసించారు. పరిశ్రమలకు భూమి సేకరణ సమస్య సాధకబాధకాలను చర్చించారు. అక్టోబర్ విప్లవ 90వ వార్షికోత్సవ సందర్భంగా జేజేలర్పిస్తూ మానవ చరిత్రనే మలుపు తిప్పిన ఆ విప్లవం తర్వాతి కాలంలో ఎదురు దెబ్బలు తినడానికి దారి తీసిన పరిస్థితులను రేఖామాత్రంగా స్పృశించారు. ఆ అనుభవాల నుంచి పాఠాలు తీసుకుని 21వ శతాబ్దంలో సోషలిజం సాధించేందుకు పోరాడవలసిన మార్గాన్ని, అవకాశాలను తెలియజేశారు.

రాజకీయాలు అన్న భాగంలో నందిగ్రామ్, రాష్ట్రపతి ఎన్నికలు, నాల్కో పరిరక్షణ పోరాటం, టెర్రరిజంపై యుద్ధం పూర్వాపరాలు, 25 ఏళ్ల ఎమర్జన్సీ పాఠాలు వగైరా అంశాలున్నాయి. ఎల్‌టిటిఇ సమస్యను పరిశీలించే వ్యాసం కూడా ఈ భాగంలో వుంది. ఆఖరుగా సిపిఎం అన్న భాగంలో నాలుగు వ్యాసాలున్నాయి. కేరళలో కొన్ని ఘటనల ఆధారంగా సిపిఎంపై సాగిన దుష్ప్రచారానికి పదునైన సమాధానం వాటిలో వుంది. ప్రజా విప్లవ పార్టీ నిర్మాణంలో కర్తవ్యాలను తెల్పే వ్యాసం మరొకటి.

భారత దేశ రాజకీయాలలో అత్యంత కల్లోలితమైన 1997-2008 మధ్య కాలంలో ప్రకాశ్ కరత్ రాసిన ప్రధాన వ్యాసాలన్నిటినీ ఇందులో చూడగలం. వీటిని ఒక్కసారి తిరగేస్తే భారత రాజకీయాల క్రమానుగత పరిణామం కళ్ల ముందు సాక్షాత్కరిస్తుంది. అన్ని సందర్భాల్లోనూ వామపక్షాలు ఒక సూత్ర ప్రకారమే వ్యవహరిస్తున్న సత్యం అవగతమవుతుంది. ఆ రీత్యా వామపక్ష విమర్శకులు కూడా వీటిని తప్పక చదవడం మంచిది.

POLITICS
AND
POLICIES
Prakash Karat
Rs.200/-
Pages.388
For copies:
Prajasakti Book House
H.No.1-1187/1/2,
Viveknagar,
Chikkadapally,
Hyderabad.

*



విజ్ఞాన వీచిక

ఎస్. వెంకట్రావ్

చంద్రయాన్ ముందూ, వెనుకా...

అంతా సవ్యంగా జరిగితే మరో మూడు వారాల్లో చంద్రమండలంపై తొలిసారిగా భారత జాతీయజెండా జిగేల్ మంటుంది. చంద్రమండలానికి వ్యోమనౌకను పంపిన నాలుగు దేశాల సరసన భారత్ కూడా చేరుతుంది. అక్టోబర్ 22 ఉదయం ఆరున్నర గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి మార్పు చేయబడిన పిఎస్ఎల్వి రాకెట్ ద్వారా ప్రయోగించబడే వ్యోమనౌక రెండు వారాల సంక్లిష్ట విన్యాసాల అనంతరం చంద్రుని కక్ష్యలోకి ప్రవేశిస్తుంది. వ్యోమనౌక చంద్రోపరితలంపై దిగదు. రెండు సంవత్సరాల పాటు చంద్రుని చుట్టూ పరిభ్రమిస్తూ పరిశోధనలు చేస్తుంది. సేకరించిన సమాచారాన్ని భూమికి పంపుతుంది.



చంద్రయాన్ 1 లో 11 ముఖ్యమైన పరికరాలున్నాయి. అయిదు పరికరాలను భారతీయ శాస్త్రవేత్తలు స్వంత సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించగా మరో ఆరు పరికరాలను ఐరోపా, అమెరికాలు నిర్మించాయి. చంద్రుని ఉపరితలంపై ముఖ్యంగా చంద్రుని దక్షిణ ధృవంలో నేలమీదగాని, నేల లోపల గాని నీటి జాడలు ఉన్నాయేమో కనుగొనడం, చంద్రోపరితలం యొక్క రసాయన నిర్మాణాన్ని, లవణాల లభ్యతను గురించి తెలుసుకోవడం ఈ పరికరాల పని. అలాగే వ్యోమనౌకలోని శక్తివంతమైన రిమోట్ సెన్సింగ్ పరికరాలు చంద్రుని ఉపరితలం మ్యాపులు తయారు చేస్తాయి. ఈ మ్యాపుల వల్ల రానున్న కాలంలో భారత్‌తో సహా వివిధ దేశాలు పంపే వ్యోమనౌకలు దిగడానికి అనువైన ప్రదేశాలను గుర్తించడం జరుగుతుంది. అందువల్ల చంద్రయాన్ కార్యక్రమం ఒక్క భారత్‌కే కాకుండా భవిష్యత్ చంద్రయానాలు చేసే అన్ని దేశాలకూ తోడ్పడుతుంది.

చంద్రయాన్ 1 ప్రధానంగా చంద్రుని చుట్టూ తిరగడానికే ఉద్దేశించిన కార్యక్రమం. అయితే మాజీ రాష్ట్రపతి, ప్రముఖ అంతరిక్ష పరిశోధకుడు అబ్దుల్ కలామ్ సూచన మేరకు ఇందులో 29 కిలో గ్రాముల పరికరాన్ని ఉంచారు. చంద్రుని ఉపరితలానికి 100 కిలోమీటర్ల ఎత్తు కక్ష్యలో వ్యోమనౌక స్థిరపడగానే ఈ పరికరాన్ని కిందకు జారవిడుస్తారు. దీని ఉపరితలంపై మూడు రంగుల జాతీయ జెండాను పెయింట్ చేశారు గనుక తొలిసారి చంద్రోపరితలంపై మువ్వన్నెల జెండా ముద్ర కనిపిస్తుంది. ఈ పరికరాన్ని "మూన్ ఇంపాక్ట్ ప్రోబ్" అంటున్నారు. చంద్రుని ఉపరితలాన్ని పరిశోధించే కొన్ని శాస్త్ర పరికరాలు దీనిలో ఉన్నప్పటికీ ఇది ప్రధానంగా చంద్రునిమీద దిగే సింబాలిక్ పరికరం మాత్రమే.

భారత చంద్రయాన్‌ను అనుసరిస్తూ అనేక దేశాలు చంద్ర మండలంపైకి తమతమ దేశాల వ్యోమనౌకలు పంపడానికి సిద్ధంగా ఉన్నాయి. కొన్ని దేశాల వ్యోమనౌకలు ఇప్పటికే చంద్రుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. చైనాకు చెందిన 'చాంగ్‌యే 1', జపాన్‌కు చెందిన 'కగుయా నౌక'లు ఇప్పటికే చంద్రుని చేరి భారతీయ నౌకకు ఆహ్వానం పలుకుతున్నాయి. 'చాంగ్‌యే 1'ను చైనా గత ఏడాది అక్టోబర్ 24న ప్రయోగించింది. 'కగుయా'ను జపాన్ గత ఏడాది సెప్టెంబర్ 14న ప్రయోగించింది.

ఇంకా భారత్‌తో సహా అమెరికా, రష్యా, చైనాలు చంద్రునిపైకి పంపడానికి వ్యోమనౌకలను, అంతరిక్ష వాహనాలనూ సిద్ధం చేస్తున్నాయి. మన దేశం రూపొందిస్తున్న 'చంద్రయాన్ 2' వ్యోమనౌకను 2010-11 సంవత్సరాల్లో ప్రయోగించడానికి షెడ్యూల్ నిర్ణయించారు. 'చంద్రయాన్ 2' చంద్రోపరితలంపై దిగుతుంది. అమెరికా వచ్చే ఏడాది ఫిబ్రవరిలో 'ల్యూనార్ రికన్నయిజెన్స్ ఆర్బిటర్' నౌకను పంపుతుంది. ఇంచుమించు అదే సమయంలో మరో నౌకను కూడా అమెరికా చంద్రునిమీదకు పంపబోతోంది. వచ్చే ఏడాది రష్యా కూడా 'ల్యూనా-గ్లోబ్' అనే నౌకను చంద్రునిమీదకు పంపబోతోంది. చైనా కూడా 2009లోనే మరో 'చాంగ్‌యే 1' (నకలు) నౌకను పంపుతోంది. ఆ తరువాత 2011 నుండి 2014 మధ్య చంద్రునిపైకి పంపడానికి అమెరికా మూడు వ్యోమనౌకలను సిద్ధం చేస్తోంది. ఇవి కాక 2012లో చైనా చంద్రుని ఉపరితలం మీద దించడానికి 'చాంగ్‌యే 2' నౌకను సిద్ధం చేస్తుండగా, బ్రిటన్ 'మూన్‌లైట్' అనే నౌకను సిద్ధం చేస్తోంది. ఈలోగా జర్మనీ 2012లో 'లియో' అనే వ్యోమనౌకనూ, జపాన్ 2010లో 'ల్యూనార్-ఎ' అనే వ్యోమనౌకనూ పంపడానికి ప్రణాళికలు వేసి తరువాత బడ్జెట్ లేక ఇతర కారణాలవల్ల ఉపసంహరించుకున్నాయి.

పైన చెప్పినవన్నీ మానవ రహిత వ్యోమనౌకలు. చంద్రునిపైకి తమ దేశ పౌరులను పంపి పరిశోధనలు గావించడానికి కూడా అమెరికా, రష్యా, చైనా, భారత్‌లు పోటీ పడుతున్నాయి. అమెరికా 2018లోనే చంద్రునిపైకి మానవులను పంపడానికి ప్రణాళిక సిద్ధం చేయగా భారత్, చైనా, జపాన్‌లు 2020లో ఈ పనిచేయడానికి సిద్ధపడుతున్నాయి. ఐరోపా ఆరోరా కార్యక్రమం పేరుతో 2024 నాటికి చంద్రునిపైకి యూరోపియన్లను పంపడానికి ప్రయత్నిస్తుండగా రష్యా 2025లో రష్యన్లను అక్కడకు పంపబోతోంది.

మొత్తం మీద చూస్తే తొలిదశ చంద్రయానంలో అమెరికా, రష్యా పోటీ పడగా రెండో దశ చంద్రయానంలో అమెరికా, రష్యా, ఐరోపాలతో ఆసియా దేశాలైన చైనా, భారత్, జపాన్‌లు పోటీపడుతున్నాయి. రానున్నది ఆసియా శకం కదా మరి!

*

మనసా... తెలుసా?

హిప్నో కమలాకర్
ఫోన్ నెం:9390044031

పరీక్షలంటే భయం



నేను 10వ తరగతి చదువుతున్నాను. పరీక్షలంటే భయంగా ఉంది. అసలు పరీక్షలే రాయకూడదనుకుంటున్నాను. సలహా చెప్పగలరు.

వివేక్, కర్నూల్.

'పరీక్షల్లో రాస్తే రాస్తాను. లేకపోతే క్వశ్చన్ పేపర్ తెచ్చుకుంటాను' అనే ఆలోచనలతోనే పరీక్ష హాల్‌కి వెళ్లండి. అలా వెళ్లడం వల్ల కొన్ని పరీక్షలన్నా బాగా రాసి పాస్ అవ్వగలుగుతారు. ఇంత వరకు చదివిన పాఠ్యాంశాలు ఎంత వరకు అర్థమైనవో, ఫలితాత్మకమైనవో తెలియచేసేది పరీక్ష, పరీక్షల్లో ప్రతిభ కనపరచాలంటే మీ భయాన్ని విడిచి పెట్టాలి. భయం మిమ్మల్ని అలుముకున్నప్పడు మీ అంతరంగాల్లో నిల్వవున్న సమాచారమేది మీకు అందుబాటులోకి రాదు. భయంతో కల్లోల భరితమైన మీ మైండ్ సమాచారాన్ని ప్రవేశించనివ్వదు. భయాన్ని విడిచిపెట్టి ప్రశాంతతను కల్గి ఉంటే మీరు మంచి ఫలితాల్ని సాధించగల్గుతారు. ప్రతిరోజు ఇలా సెల్ఫ్ హిప్నసిస్ చేసుకోండి. "నేనెంతో ప్రశాంతంగా ఉన్నాను. నా మనసు, శరీరం చాలా ప్రశాంతంగా ఉన్నాయి. నాకు వచ్చినవి నేను పరీక్షల్లో చక్కగా రాస్తాను. నేను దేన్నైనా ధైర్యంగా ఎదుర్కొంటాను. నేను చదివిన ప్రతి విషయం నాకు గుర్తుంటుంది" ఇలా అన్నమాట. ప్రతిరోజు ఏదో ఒక సబ్జెక్ట్ క్వశ్చన్ పేపర్‌ను టైమ్ ప్రకారం చూసి రాయండి. బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు, రిలాక్సేషన్ ఎక్సర్‌సైజులు చేయండి.

పని మీద విరక్తితో...

మాది ఉమ్మడి కుటుంబం. నేను ఉద్యోగం చేస్తున్నాను. ఇంటి... ఆఫీసు పనులతో సమయం ఉండటంలేదు. సెలవు రోజు కూడా విశ్రాంతి ఉండటంలేదు. దానితో పని అంటేనే విరక్తితో చనిపోవాలనిపిస్తుంది. సలహా ఇవ్వగలరు.

ప్రణబ్, నిజామాబాద్.

అన్ని పనులు మీరు చేయడమంటే మాటలు కాదు. ఉద్యోగం చేసేవారందరూ ఇలానే గందరగోళంలో పడుతూ ఉంటారు. మీరు ఒక పుస్తకంలో రాసుకుని దాని ప్రణాళిక ప్రకారం సరి చేసుకోండి. మీది ఉమ్మడి కుటుంబం అంటున్నారు కాబట్టి పనులను అందరికీ పంచండి. ఎవరు చేయగల పనులను వారికి అప్పగించండి. పిల్లలకు కూడా పని చేయటం అలవాటు చేయండి. అవసరమైతే పని మనిషిని పెట్టుకోండి. అలా పనులు పంచుకోవడం వల్ల విశ్రాంతిగా ఉంటుంది. మరింత ఉత్సాహంగా పని చెయ్యగలుగుతారు. ఆల్ ది బెస్ట్.

నత్తి పెరుగుతుంటే...

నేను 2007లో డిగ్రీ పూర్తిచేశాను. నాకు ఉన్న పెద్ద సమస్య నేను మనసులో ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా బయట వాళ్లతో మాట్లాడాలనుకుంటాను. తీరా ఎదుటి వ్యక్తితో మాట్లాడాలంటే నాలో నత్తి విపరీతంగా పెరిగిపోతుంది. దీనికి నేను ఏమి చెయ్యాలి. నాకు అర్థం కావడం లేదు. మంచి సలహా ఇవ్వగలరు.

బాలు, నందిగామ.

మాట్లాడడం అనే కార్యక్రమం శారీరక, మానసిక విధానాలకు సంబంధించినది. శారీరక వ్యవస్థకు, మానసిక వ్యవస్థకు సరయిన పొత్తు కుదరాలి. శారీరక అంశాలతో పాటు, ఉఛ్వాస... నిశ్వాస ప్రక్రియ మాటలు ఫ్రీగా, సజావుగా... ఒక ప్రవాహంలా బయటకి రావటానికి అనువైందిగా ఉండాలి. ఊపిరితిత్తుల నుండి బయటికి పంపబడే గాలి మాట్లాడటానికి మూలాధారమైంది. అంచేత శ్వాసక్రియ నియంత్రణ అతి ముఖ్యమైన అంశం. దీంతోపాటు రిలాక్స్ అవడం ఎలాగో శరీరానికి నేర్పించండి. నోటి నుండి టెన్షన్‌ను విడుదల చేయండి. అందువల్ల మాటలకు అవరోధం ఏర్పడదు. మీ పట్ల మీకు నమ్మకం ఉంటే నత్తే కాదు అనేక విషయాల్లో మీ వైఖరి పూర్తిగా మారిపోతుంది.

వాగుతుంటే...తట్టుకోలేక...

మా నాన్నగారు బాగా తాగుతాడు. ఏ పనీ చెయ్యడు. ఇష్టం వచ్చినట్టు ఇంట్లో అమ్మను నీచంగా తిడుతుంటాడు. అయితే అది నేను తట్టుకోలేక మా నాన్నగారి మీద చెయ్యి చేసుకున్నాను.దాంతో నాకు కొన్ని శాపాలు పెట్టాడు. ఆ శాపాలు నాకు భవిష్యత్తులో తాకుతాయేమోనని భయంగా ఉంది. ఇప్పుడు నన్ను డిగ్రీ చదివిస్తున్నారు. మానాన్న పనికి కూడా పోతున్నాడు. దీంతో నేను తట్టుకోలేక పోతున్నాను. మానాన్నగారి పట్ల చేసిన తప్పును ఎలా సవరించుకోవాలో అర్థం కావడంలేదు. నాకు ఏమీ తోచడంలేదు. దయచేసి సమాధానం ఇవ్వగలరు.

ప్రసాద్, జమ్మలమడుగు.

జరిగిన దాని గురించి ఆలోచిస్తూ నీ భవిష్యత్తును పాడుచేసుకుంటూ మీ తల్లిదండ్రులను మరల బాధకు గురిచేస్తావా! ఆలోచించు. మీనాన్నగారు మారి చక్కగా పనిచేస్తూ ఉండడం వల్ల ఆనందంగా మీ కుటుంబం ఉంది. శాపాలు పనిచేస్తే, తుపాకులు, పోలీసులు ఎందుకు. కాబట్టి వాటి గురించి అనవసరంగా ఆలోచిస్తూ నీ భవిష్యత్తుని పాడు చేసుకోకు. నీ పట్ల నీకుగల సందేహాలను బలహీనతలను విడిచిపెట్టు. నీ వ్యక్తిత్వంలో చిల్లులు వెదకటానికి ప్రయత్నించొద్దు. నీ మూర్తిత్వాన్ని నువ్వు ఒక సదభిప్రాయంతో వీక్షించు. నీపై నీకు విశ్వాసం లేనప్పడు బలాఢ్యుడివి కాలేవు. అందుచేత నీ పట్ల మీకు నమ్మకం ఉండడం చాలా అవసరం. నీ చదువుమీద దృష్టిపెట్టి చదివి గొప్పవ్యక్తిగా మారు. అదే మీ నాన్నగారికి నువ్వు ఇచ్చే గొప్ప ఆనందం.

*



డా॥ జె.పి. వైద్య

'ముఖేష్' ప్రారంభ గీతాల్లో 'దిల్ జల్తా హై తో జల్నేదే... ఆసూ న బహా- ఫరియాద్ నకర్' గీతం 'పహలీ నజర్' లోనిది. రికార్డింగ్ కు కాస్త ఆలస్యంగా వచ్చిన ముకేష్ శ్రీముఖం మీద 'ఫెడీ'మంటూ 'రీసౌండ్' వచ్చేలా వాయించిన ఘనత 'అనిల్ బిస్వాస్' ది. తలత్, సితారా దేవి, బేగమ్ అఖ్తర్, సురేంద్ర గీతాల మాధుర్యాన్ని అందజేసిన అపురూప బెంగాలీ దర్దీ మనిషి ఆయన. హిందీ సినీ విశ్వంలోని 'దీదీ' - 'ది క్వీన్ ఆఫ్ మెలోడీ' -లతా మంగేష్కర్ కు రాఖీ అన్నయ్య 'మదన్'. మిల్ట్రీ మనిషి... తుపాకీ గుండ్ల కన్న సంగీతం ధున్‌లను ప్రేమించిన రసికాగ్రణి. 'గజలోంకా బాదషా' అంటారాయన్ని. లతా గీతాల్లో గజల్ల అందాలు ఆయన 'స్పెషాలిటీ'!

మహేంద్ర కపూర్... అసలు సిసలు ఇండియన్ ఐడల్

'వెయ్యి మైళ్ల ప్రయాణమైనా ఒక్క అడుగుతోనే ప్రారంభమౌతుంది' అన్నది ఒక జపాను సామెత.

జీవితంలో తొలి అడుగులను ఎంతో చాకచక్యంగా వేసి, ఉన్నత శిఖరాలను అధిరోహించిన వాళ్లు ఎందరో ఉన్నారు.

హిందీ సినీ సంగీతం దునియాలో గుర్తింపు పొందినా, తగినంత స్థాయిలో గుర్తింపు పొందని 'బ్రాండ్ అంబాసిడర్లు' కూడా ఎందరో ఉన్నారు.

ఇటీవల 'లతా మంగేష్కర్ పురస్కారానికి ఎన్నికై, ఆవిడ పుట్టిన రోజుకు కేవలం ఒకే ఒక రోజు ముందు తన లక్షల కోట్ల రసిక శ్రోతలను దుఃఖ సాగరంలో ముంచి పోయిన ఏకైక 'ఐడల్ సింగర్ ఆఫ్ ఇండియా' 'మహేంద్ర కపూర్' గురించి ఆత్మీయంగా తలచుకుందాం ఈ పూట.

'గొప్ప పనులు పట్టుదల వల్లే సాధ్యమవుతాయి' - అని శామ్యూల్ జాన్సన్ గారు చెప్పిన మాట 'మహేంద్ర కపూర్' కు తెలుసో లేదో నాకు తెలియదు కానీ, చిన్నప్పటి నుంచి 'గాత్రం' షోకు ఉన్న ఆయనకు 'రఫి' అంటే వల్లమాలిన అభిమానం. చిన్నప్పటి నుండి రఫి పాడిన పాటలన్నీ వినీ వినీ, 'జీవితంలో మొహమ్మద్ రఫీ' అంతటి గాయకుడై పోవాలి అనే కలలనూ మెదడు నిండా నింపుకున్న మనిషి 'మహేంద్ర కపూర్'.

జనవరి9 1934 నాడు అమృత్ సర్‌లో జన్మించాడు. ఆయనలో రఫీ పాటల పిచ్చి ఎక్కువ. ముంబయికి వచ్చి 'నేను అచ్చం మీలాగే పాడతాను. వినండి ప్లీజ్...' అంటూ దులిపేయకుండా, సున్నితంగా 'మంత్రం' వినిపించాడు చెవుల్లో-

-'చూడు అబ్బీ! మంచి గాయకుడిగా రాణించాలంటే శాస్త్రీయ సంగీతం మీద పట్టు చాలా అవసరం...'

గురువుగారి మంత్రం పని చేసింది.

ఈ రోజుల్లో 'బుల్లితెర మీది సిత్రాలు....' 'భారతీయ ఐడల్ సింగర్' తమాషాలూ.... 'ఎస్సెమ్మెస్ గొడవలూ' మనం చూసి వేసారి పోతున్నాం. ఆరోజుల్లో సెల్‌ఫోన్లు లేవు. ఎస్సెమ్మెస్ గొడవలూ.... తెరవెనుక భాగోతాలూ లేవు. పైగా పరీక్షకులుగా వచ్చినవారు చిన్నవారు అసలేకారు. హిందీ సినీ దునియాలో ఆరితేరిన నిష్ణాతులు వారు.

హిందీ సంగీత దునియాల్లో 'ఉడుం పట్టు' ఉన్న అసలు సిసలు వజన్ దార్ వ్యక్తిత్వం ఉన్నవాళ్లే వాళ్లందరూ!

1957లో జరిగిన 'ఆల్ ఇండియా మెట్రో- మర్ఫీ కాంపిటీషన్'లో తలమానికంలా నెగ్గాడు మహేంద్ర కపూర్. జడ్జీలుగా వ్యవహరించిన హేమాహేమీలు ఎవరో తెలుసా?

సి. రామచంద్ర- 'ఆనా మెరీ జాన్ సండే కే సండే' లాంటి 'వెస్టర్న్ సంగీతం ధున్‌లతో అలనాటి సినీ రసికులను వెర్రెత్తించిన మరాఠా సంగీత కారుడు ఆయన. ఆయన సంగీతంలో రూపు దిద్దుకున్న 'అనార్కలీ' పాటలు వింటే చాలు- ఆయన సత్తా ఏమిటో తెలుస్తుంది.

నౌషాద్- గురించి ప్రత్యేకంగా చెప్పే/రాసే అవసరమే లేదనుకుంటాను. హిందీ చలన చిత్ర సంగీత సామ్రాజ్యంలో నౌషాద్ ఆది చక్రవర్తిలాంటివాడు. మొగల్-ఎ-ఆజమ్ లోని 'ప్యార్ కియాతో డర్నా క్యా' కానీండి, భారతీయ శాస్త్రీయ సంగీతంలోని ఆణిముత్యంలాంటి రాగాలను దోసిళ్లకొద్ది అందించిన 'బైజూ బావ్రా' గీతాలు కానీండి, 'కోహినూర్'లోని 'మధుబన్ మే రాధికా నాచేరే' కానీండి. నౌషాద్ 'మిరాస్' మిడాస్ టచ్ లాంటిది.

అనిల్ బిస్వాస్- ఈ తరం రసికులకు అనిల్ బిస్వాస్ అంతగా తెలియకపోవచ్చు. కానీ, ఆ తరంవారు ఆయన సంగీతం జాదూకు మురిసిపోయిన వారే!

'ముఖేష్' ప్రారంభ గీతాల్లో 'దిల్ జల్తా హై తో జల్నేదే... ఆసూ న బహా- ఫరియాద్ నకర్' గీతం 'పహలీ నజర్' లోనిది. రికార్డింగ్ కు కాస్త ఆలస్యంగా వచ్చిన ముకేష్ శ్రీముఖం మీద 'ఫెడీ'మంటూ 'రీసౌండ్' వచ్చేలా వాయించిన ఘనత 'అనిల్ బిస్వాస్' ది. తలత్, సితారా దేవి, బేగమ్ అఖ్తర్, సురేంద్ర గీతాల మాధుర్యాన్ని అందజేసిన అపురూప బెంగాలీ దర్దీ మనిషి ఆయన.

మదన్ మోహన్- హిందీ సినీ విశ్వంలోని 'దీదీ' - 'ది క్వీన్ ఆఫ్ మెలోడీ'



ఆశా భోంస్లే, రఫీలతో...

-లతా మంగేష్కర్ కు రాఖీ అన్నయ్య 'మదన్'. మిత్రి మనిషి... తుపాకీ గుండ్ల కన్న సంగీతం ధున్‌లను ప్రేమించిన రసికాగ్రణి. 'గజలోంకా బాదషా' అంటారాయన్ని. లతా గీతాల్లో గజల్ల అందాలు ఆయన 'స్పెషాలిటీ!

ఉదాహరణకు ముచ్చటగా మూడు మాత్రమే పేర్కొంటాను. (స్థలాభావం వల్ల)

- 'జానా థా హమ్‌సే దూర్ బహానే బనాలియే'-
- 'యూం హసరతోం కే దాగ్ మొహబ్బత్ మే ధోలియే...'
- 'ఉన్‌కో ఏ షికాయత్ హైకే హమ్ కుచ్ నహీ కహ్‌తే'

ఇవి చాలవూ మదన్ సంగీతం 'ఏకే47' ఎంతటిదో తెలియచెప్పడానికి!

వసంత్ దేశాయ్- వి. శాంతారాం గారి 'ఝనక్ ఝనక్ పాయల్ బాజే'లోని 13 గీతాల్లో ఏదైనా వినండి. ఓపికలేని వారు కనీసం 'గుడ్డి' చిత్రంలోని 'బోలెరే పపిహరా' (వాణి జయరాం) గీతం వినండి. బస్! వసంత్ దేశాయ్ అర్థమైపోతారు.

సి.రామచంద్ర- నౌషాద్ - అనిల్ బిస్వాస్ - మదన్ మోహన్ -వసంత్ దేశాయ్ లాంటివాళ్లు 'బిడ్డా! నువ్వు పాస్ అయిపోయావు! జావ్! అని 'మహేంద్ర కపూర్' ను ఆశీర్వదించాక మనం ఎవ్వరం? - 'అబ్బే! ఒప్పుకోం సార్లూ...' అనడానికి?

వి. శాంతారాం మరాఠీ సినీ ప్రపంచానికి చక్రవర్తి లాంటివారు. వారు మహేంద్ర కపూర్‌తో పాడించారు. సంగీతం సి. రామచంద్రది. ఆ దిగ్గజాల సృష్టి 'నవరంగ్' -గీతం - 'ఆధా హై చంద్రమా... రాత్ ఆధీ! రహ్‌నా జాయే తెరీ మెరీ బాత్ ఆధీ...' పాట విన్న ఆ తరం వారు 'ఆధీ' అంటే సగం కాదు.... హోల్ మొత్తం మీద 'ఫ్లాట్' అయిపోయారు.

ఆ తర్వాత 'బి.ఆర్.చోప్రా' లాంటి దిగ్గజం - 'రవి' లాంటి ప్రతిభా పాటవం ఉన్న సంగీత కారుడి ఆశీర్వాదంతో 'ధూల్ కా ఫూల్' లోని పాటలు వచ్చాయి.

లతా మంగేష్కర్‌తో మార్కెట్లో అడుగుపెట్టిన 'తెరే ప్యార్‌కా ఆస్రా చాహ్‌తా హుం.... వఫా కర్ రహా హుం... వఫా చాహ్‌తా హుం' హిందీ సినీ ప్రపంచంలో ప్రకంపనలు సృష్టించింది.

'బినాకా గీత్ మాలా' లో 'టాప్ గీతం' గా చాలా రోజులు మత్తు కలిగించిన అపూర్వ సృష్టి అది.

ఓపిక చేసుకుని ఆ గీతాలను మళ్లీ ఓసారి వినండి. అలనాటి సంగీతం తాజాదనం అర్థమౌతుంది.

ఆనాటి గాయకులూ చిన్నవాళ్లు కారు.

మొహమ్మద్ రఫీ, ముఖేష్, తలత్ మొహమూద్, కిషోర్ కుమార్, హేమంత్ కుమార్ లాంటివారు హిందీ సంగీత సీమను ఏలుతున్న రోజులు అవి. మహేంద్ర కపూర్ సులువుగానే వారి చెంతచేరి నిలబడిపోయాడు. దానికి కారణం 'రవి' - 'యన్.దత్తా' - 'బి.ఆర్. చోప్రా'లాంటివారు... 'సాహిర్ లుధ్యానవీ' లాంటి 'దమ్‌దార్' కవుల రచనలు! కొన్ని అపురూపమైన గీతాలను తలచుకోకుండా ఎలా ఉంటాం?

- చలో ఎక్ బార్ ఫిర్‌సే అజనబీ బన్ జాయే హమ్ దోనో....
- ఆజా ఆజారే తుఝ్‌కో మేరా ప్యార్ పుకారే...
- ఆ భి జా...
- ఆప్ ఆయేతో బహారే....

ఇవన్నీ 'గుమ్‌రాహ్' లోని సాహిర్/రవీల అపూర్వ సమ్మేళనాలు! శశికళా - మాలాసిన్హా -సునీల్ దత్ -అశోక్ కుమార్‌ల అద్వితీయమైన నటనా కౌశల్యానికి తోడు ఆ గీతాలు నేటికీ 'చిరయవ్వన గీత లహరులే'!

'హమ్ రాజ్' - బి.ఆర్. చోప్రా సినిమాల్లో మరో కలికితురాయి. సునీల్ దత్ -రాజ్‌కుమార్ లతో నటించిన 'మీనా' కు అది ఒకే ఒక సినిమా! నేడు వారు ముగ్గురూ మనమధ్య లేరు. పాటలు చిరయవ్వనంగా నేటికీ చెవుల్లో చెత్తను దులిపేస్తూ ఉంటాయి.

- నీలె గగన్ కే తలే....
- న మూం ఛుపాయే జియో
- తుమ్ అగర్ సాథ్ దేనే కా వాదా కరో
- కిసీ పత్థర్ కే మూరత్ సే....

అన్నీ ఎవర్ గ్రీన్ గీతాలే!

ఆరోజుల్లో అన్నీ 'ఎస్టాబ్లిష్డ్ ఫ్యాక్టర్స్' లా ఉండేవి.

ముఖేష్ గొంతు 'రాజ్ కపూర్' కోసం! దిలీప్ కోసం తొలిరోజుల్లో తలత్ మొహమూద్ - తర్వాతి రోజుల్లో రఫీ సాహెబ్! దట్సాల్!

దేవానంద్ కోసం 'రఫీ' .... తర్వాత 'కిషోర్' !

షమ్మీ కపూర్ కోసం హమేషా ఎవర్ గ్రీన్ 'రఫీ'...

మహేంద్ర కపూర్‌కు అస్సలు దూరడానికే అవకాశం లేని పరిస్థితులు అవి. కానీ దిలీప్ అంతటి సినీ ఉత్తుంగ ఎవరెస్ట్ శిఖరానికే 'గోపీ' - 'సగీనా' లో మహేంద్ర కపూర్ గొంతును అందించగలిగాడు. అది ఆయన సక్సెస్ స్టోరీ!

'సర్వం భారత్ మయం' లాంటి హిందీ సినీ 'భారత్' మనోజ్ కపూర్ చిత్రం 'ఉప్‌కార్' లోని 'మేరె దేశ్‌కి ధర్తీ'తో మహేంద్ర కపూర్ స్వాతంత్ర దినోత్సవం కోసం 'ది మస్ట్' లాంటి అరుదైన గౌరవం పొందాడు. ఆరోజు ఆ పాట విన్పించని 'రేడియో'లేదు. ఊరూలేదు, వాడాలేదు.

క్రాంతి, షోర్, పూరబ్ ఔర్ పశ్చిమ్ తోపాటు మరాఠీ 'సిల్వర్ జ్యూబ్లీ వండర్' దాదా కోండ్కే మరాఠీ పాటలన్నీ 'మహేంద్ర' - వండర్సే! గుమ్ రాహ్ - హమరాజ్ - రోటీ కప్డా ఔర్ మకాన్ -కోసం 'ఫిలింఫేర్ అవార్డ్స్' - ఉప్‌కార్ లోని 'మేరె దేశ్‌కి ధర్తీ' కోసం ' జాతీయ పురస్కారం' పొందాడు ఆయన.

గుజరాతీ, పంజాబీ, ఒడియా, సింధీ, మళయాళీ, బెంగాలీ భాషల్లోనూ తన సుస్వరాన్ని అందించాడు. గుజరాత్ ప్రభుత్వం వారి పురస్కారం వరుసగా ఆరుసార్లు చేజిక్కించుకున్నాడు. పంజాబీ ప్రభుత్వ పురస్కారం మూడుసార్లు పొందాడు. 'పద్మశ్రీ' వచ్చి వాలింది ఒళ్లో!

ప్రతిష్ఠాత్మక 'లతా మంగేష్కర్ పురస్కారం కూడా చెంతచేరింది. ఇన్ని గౌరవ పురస్కారాలు పొందినా 'మహేంద్ర కపూర్' కు రావాల్సినంత, దక్కవలసినంత, పొందవలసినంత అందలేదేమో అనిపిస్తుంది. నేరుగా మబ్బుల్ని దాటి ఆకాశం అంచులనందుకున్న ఆ గొంతు 'ధార్'కు మనలాంటి వాళ్లం పిచ్చివాళ్లమై పోయాం!

ఎస్సెమ్మెస్‌లు లేని ఆతరం లోని 'మహేంద్ర కపూర్' -మబ్బులకావలి దునియా నుండి అనుదినం మనకు ఎస్సెమ్మెస్‌లు చేస్తూనే ఉంటాడు... 'నీలె గగన్ కే తలేఁ' అంటూ! అందుకే ఆయన అసలు సిసలు ఇండియన్ ఐడల్....!

❄

ఎలక్ట్రానిక్ మీడియా

పరిణామానికి, స్వభావానికి అద్దం పట్టిన వ్యాసాలు

ప్రస్తుతం కంప్యూటర్ యుగం అంటున్నాం. పిసి కంప్యూటర్లు మధ్యతరగతి ఇళ్ళల్లోకి కూడా ఇంకా పూర్తిగా ప్రవేశించనే లేదు. అంతలోనే ల్యాప్‌టాప్‌ల పరంపర వచ్చేసింది. ఇక ఇంటర్‌నెట్ సంగతి చెప్పనక్కర్లేదు. అలాగే దూరదర్శన్ కార్యక్రమాలతో అలరిస్తున్న టి.వి. అందుబాటులోకి వచ్చిన మరుక్షణమే వందలాది ప్రయివేట్ ఛానళ్ళతో సమాచార విప్లవం దూసుకొచ్చింది. సాంకేతిక విప్లవం కారణంగా నూతన అవకాశాలు, సౌకర్యాలు ప్రజలు అందుకోలేనంత వేగంగా వచ్చేస్తున్నాయి. ఇవన్నీ ప్రజానీకం మీద ఎటువంటి ప్రభావం చూపుతున్నాయో పరిశీలించే అవకాశం కూడా లేనంత వేగంగా ఈ మార్పులు జరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఉపగ్రహ చానళ్ళ రాకతో ప్రపంచంలోని మారుమూల ప్రాంతాల సంగతులన్నీ టి.వి తెరమీద ప్రత్యక్షమవుతున్నాయి. ఇదంతా అభివృద్ధిలో భాగమే అనడంలో సందేహం లేదు. అయితే ఇంత గొప్ప సాధనాలు సమాజాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తున్నాయి? ఇంత వేగంగా ప్రవేశించిన ఈ సమాచార సాధనాలు ప్రజానీకానికి ఎటువంటి సమాచారాన్ని చేరవేస్తున్నాయి? ఎటువంటి భావజాలాన్ని వ్యాప్తిచేస్తున్నాయి? ప్రజల శ్రేయస్సు, ప్రయోజనం కేంద్రంగా ఇవి కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేస్తున్నాయా? అని ఆలోచిస్తే నిరాశే కలుగుతుంది. ఇంత శక్తివంతమైన సమాచార సాధనం బాధ్యతా రాహిత్యంతో కొనసాగితే సమాజానికి జరిగే నష్టం ఊహించలేనంతగా ఉంటుంది. ముఖ్యంగా పెట్టుబడి పెట్టడానికి, వ్యాపారం చేసుకోవడానికి ఇవన్నీ ఏర్పాటు చేస్తున్నప్పుడు మౌలికంగానే మేలు కన్నా కీడే ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. లాభాల కాంక్ష ప్రజా శ్రేయస్సును మరుగున పడేస్తుంది.



ప్రముఖ కాలమిస్టు నాగసూరి వేణుగోపాల్ సైన్స్ వ్యాసాల రచయితగా సుపరిచితులు. ఎలక్ట్రానిక్ మీడియా రంగప్రవేశం చేసిననాటి నుండి ఆ పరిణామాలను నిశితంగా గమనిస్తూ వివిధ పత్రికలలో కాలమ్స్ రాస్తున్నారు.టి.వి. జర్నలిజంలో వస్తున్న మార్పుల్ని ఒక క్రమపద్ధతిలో రికార్డు చేస్తున్నారు. వాటిని ఎన్.కె. పబ్లికేషన్స్, విజయనగరం వారు పుస్తకాల రూపంలో తీసుకువస్తున్నారు. 2002-2005 మధ్య వార్త, ఆంధ్రభూమి దినపత్రికల కాలమ్స్‌లో రాసిన ప్రధానమైన ఏభై వ్యాసాలను 'సమాచార బాట-సంచలనాల వేట' పుస్తకంగా ప్రచురించారు. గతంలో 'టీవీ ముచ్చట్లు', 'చానళ్ళ విస్తృతి-సీరియళ్ళ వికృతి', 'చానళ్ళ సందడి-సీరియళ్ళ హడావుడి' ఈ వరుసలో వచ్చిన పుస్తకాలు. తెలుగు మీడియాకు సంబంధించినంత వరకు టీవీ జర్నలిజం గురించి ఇంత విస్తృతంగా రాసిన వారు మరొకరు కనపడరు. టీవీలలో ప్రసారం అయ్యే అనేక కార్యక్రమాల గురించి విశ్లేషణలు ఈ పుస్తకంలో ఉన్నాయి. వార్తల నుండి సీరియల్స్ వరకూ ప్రస్తావిస్తూ వాటి లోటుపాట్లను చర్చకు పెట్టారు. టీవీ9 చానల్‌లో వార్తలకు ముందు ప్రసారం చేసే వికటకవి వంటి కార్యక్రమం శీర్షికను ఎంత చక్కని తెలుగు శీర్షిక అంటూ ప్రశంసిస్తారు. వెంటనే అదే చానల్‌లో విచ్చలవిడిగా ఇంగ్లీషు పదాల వాడకం గురించి విమర్శిస్తారు. ఈటీవీలో 'తెలుగు-వెలుగు' కార్యక్రమ ప్రాధాన్యతను చెబుతూనే ఆ చానల్‌లో ప్రసారమయ్యే 'నేరాలు-ఘోరాలు' కార్యక్రమాన్ని కఠినంగా విమర్శిస్తారు. ఈ వ్యాసాలు చదివిన పాఠకులు వ్యాసకర్త కృషిని గుర్తించకుండా ఉండలేరు. అలాగే చానళ్ళ బాధ్యతా రాహిత్యాన్ని, జవాబుదారీతనం లేనితనాన్ని ఎండగట్టడాన్ని అభినందించకుండా ఉండలేరు. ఎలక్ట్రానిక్ మీడియా ఎంత శక్తివంతమైనదో అవగాహన ఉన్న వ్యాసరచయిత వాటి తీరుతెన్నులను విశ్లేషిస్తూ పెద్దపనినే పెట్టుకున్నారు. తామరతంపరగా పుట్టుకొస్తున్న చానళ్ళ కార్యక్రమాలను వీక్షిస్తూ వాటి మంచిచెడ్డలను నిర్మొహమాటంగా తేల్చిచెప్పడం సాహసమే. టీవీ కార్యక్రమాల ప్రసారాలకు సంబంధించిన సాంకేతిక విషయాలను కూడా అతి సరళంగా ప్రస్తావిస్తూ పాఠకుల అవగాహనకు తోడ్పడతారు. చానళ్ళ పోటీతత్వం కారణంగా ప్రసారం చేసే తొందరపాటు వార్తలను చర్చకు పెట్టి చానళ్ళ జవాబుదారీతనాన్ని ప్రశ్నిస్తారు. ఒక చానల్‌లో హెచ్ఐవి సోకింది అని ఒక వ్యక్తి వార్తను ప్రసారం చేసిన తర్వాత సదరు వ్యక్తికి హెచ్ఐవి లేదని తేలడం, అప్పటికే సదరు వ్యక్తికి జరగాల్సిన నష్టం జరిగిపోవడం వంటి అంశాలను చర్చకు పెట్టి చానళ్ళ తీరును ప్రశ్నిస్తారు. అశ్లీలత, హింస వంటి అంశాలను తన వ్యాసాలలో విశ్లేషిస్తూ చాలా తీవ్రంగా చానళ్ళ తీరును తప్పుపట్టారు. ఒక సాధారణ వీక్షకుడి స్థాయిలో చానళ్ళ ప్రసారాలను గమనిస్తూ ఎప్పటికప్పుడు వాటిని చర్చిస్తూ పాఠకుల దృష్టికి తీసుకురావడం అభినందనీయం. టీవీ చానళ్ళ తీరుకు పూర్తిగా అద్దంపట్టే రీతిలో ఒక వ్యాసంలో రచయిత మాటలను చూడండి- *'సూర్యోదయానికి పూర్వమే భాజాభజంత్రీలు లేకపోయినా మంగళకరమైనవనే ఉద్దేశ్యంతో దాదాపు అన్ని చానళ్ళు ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రారంభిస్తాయి. భక్తి గీతాలు దేవుళ్ల బొమ్మలతో హోరున వినిపిస్తాయి. బాబాలు, దేవదూతలు, యోగులు, మతగురువులు- కంటికింపుగా కనబడుతూ అన్నీ త్యాగం చేయమంటూ కనబడతారు. ఇంత బుద్ధిగా అమృతవాక్కులు పంచే చానళ్ళు క్రమంగా గడియారం ముల్లు కదలికతో పాటు - ఆరోగ్యం, వార్తలు, సినిమా పాటలు, సీరియళ్ళు వంటివి ప్రసారం చేస్తాయి. చీకటి క్రమంగా దట్టమయ్యేసరికి - అర్ధరాత్రి దగ్గరికొచ్చేసరికి అసలు స్వరూపం జడలు విచ్చుకుంటుంది. భాషాభేదాలు లేకుండా 'మిడ్‌నైట్ మసాలా' కార్యక్రమాలు రంజుగా అందిస్తారు'* అంటారు. ఈ మాటలు ప్రస్తుతం టీవీ చానళ్ళ నిజస్వరూపాన్ని చూపిస్తాయి. ఏదైనా వ్యాపార కేంద్రంగా సాగినప్పుడు లాభాల ఆరాటంలో ఎంతకైనా దిగజారడం సహజం. ప్రభుత్వాలు ప్రవేటీకరణ వైపు సమాజాన్ని నెడుతున్నప్పుడు గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలు ఉన్నాయే అనుకున్న రీతిలో ఇలాంటి అంశాలు ఉంటాయి. ప్రవేట్ చానళ్ళపై నియంత్రణ అంత సులువైన విషయం కాదు. వ్యవస్థ మౌలికంగా మారనంతకాలం ప్రతీ రంగమూ సమాజంలో కాలుష్యం వెదజల్లుతూనే ఉంటుంది. అలాగే టీవీ జర్నలిజం కూడా. అయితే వక్రీకరణలు సాగినా కొంతైనా సమాచారం ప్రజలకు అందడం గుడ్డిలో మెల్ల. ప్రజలలో చానళ్ళ కార్యక్రమాల పట్ల అవగాహన పెంచడానికి దోహదం చేస్తున్న వ్యాస రచయితకు అభినందనలు. వ్యాసాలలో భాష సరళంగా ఉండడమే కాకుండా, రచయిత శైలి ఆకర్షణీయంగా ఉంది. 'తెలుగు సీసాలో తమిళ సారా!','ఫ్యాషన్ అనబడే పోర్న్', 'పాడిందే పాడిన కెమెరా గళాలు', 'ఎదగడానికి టీవీ ఊతం' వంటి వ్యాసాల శీర్షికలు ఆకట్టుకుంటాయి. 'సమాచారం బాట-సంచలనాల వేట' చదవదగిన పుస్తకం.

- వీరప్రసాద్

తెలుగు టీవీ జర్నలిజం తీరుతెన్నులు
సమాచారం బాట- సంచలనాల వేట
రచయిత: నాగసూరి వేణుగోపాల్
పేజీలు: 240, వెల: రూ.125/-
ప్రతులు దొరుకుచోటు:
ఎన్.కె. పబ్లికేషన్స్, 24-8-1, సమీరా రెసిడెన్సీ
విజయనగరం- 535 001, సెల్: 94403 43479





గుహా ఐతేనేం?!



మేడంటే మేడా కాదు ...
గూడంటే గూడూ కాదు...
పదిలంగా కట్టుకున్న పొదరిల్లూ మాది...
అని ఎవరో ఎప్పుడో రాస్తే ఇంకెవరో
తన సుస్వరంతో దానికి ప్రాణం పోశారు.
ఇదిగో ఆ పాట కొద్దిగా చెవిన పడ్డట్టుంది. ఏకంగా
గుహనే ఇంటిగా మార్చేసుకున్నారు ఇంకెవరో!
కాకపోతే ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే... ఇది
పొదరిల్లు కాదు పోష్ ఇల్లు. ఇందులో
కలర్ టీవీ, బాత్ టబ్, ఫోమ్ బెడ్, కుర్చీలు,
సోఫాలు, కార్పెట్లు ... ఒకటేంటి...సకల సౌకర్యాలు
వున్నాయి. ఇంతకీ ఎక్కడా? ఎవరూ? అని
మాత్రం దీర్ఘాలు తీసి అడక్కండే!
ఎందుకంటే మనకు తెలిస్తే
చెప్పేద్దుము కదా!!

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్టుకార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ **కలర్‌ఫోటో**ను అతికించి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్

కలంస్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్.

పేరు: ఎ.అనిల్
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: శ్రీ చక్రధరా పబ్లిక్ స్కూల్
లక్ష్యం: టీచర్ కావటం
హాబీలు: పేపర్ చదవడం, నాణేలు సేకరించటం
చిరునామా: ఎ. అనిల్
సన్నాఫ్ ఎ.సత్యనారాయణ, గాంధీనగర్-2,
సోంపేట, శ్రీకాకుళం.

పేరు: ఎస్.శ్రీకాంత్ చంద్ర
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: జడ్.పి.హెచ్ స్కూల్
లక్ష్యం: ఇంజనీర్ కావడం
హాబీలు: చదవడం, క్రికెట్ బొమ్మలు గీయటం, టీవీ చూడటం, పాటలు పాడటం.
చిరునామా: ఎస్.శ్రీకాంత్ చంద్ర
సన్నాఫ్: వీరాంజనేయులు, పొనుగుపాడు,
ఫిరంగిపురం(మం), గుంటూరు.

పేరు: బి. హరికృష్ణ
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: జి.హెచ్ స్కూల్
లక్ష్యం: ప్రజా సేవకుడు కావడం.
హాబీలు: పెయింటింగ్, మిమిక్రీ, క్రికెట్ ఆడటం, నాటకాల్లో పాల్గొనటం
చిరునామా: బి. హరికృష్ణ
సన్నాఫ్ బి. అంజయ్య,
ఎన్.టి.ఆర్ నగర్, పానగల్లు,

పేరు: ఎం. ఖాదర్
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: నేషనల్ హైస్కూల్,
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: చదవడం, పాటలు పాడటం.
చిరునామా: ఎం. ఖాదర్,
సన్నాఫ్: ఈశ్వరయ్య,
పెద్ద మారుర్, కొల్లాపూర్(మం),
మహబూబ్ నగర్.



పేరు: ఎమ్. గోపీకృష్ణ
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: జడ్.పి.హెచ్ స్కూల్
లక్ష్యం: ఇంజనీర్ కావడం
హాబీలు: చదవటం, పెయింటింగ్ టీవీ చూడటం, కోకో ఆడటం
చిరునామా: ఎమ్. గోపీకృష్ణ
సన్నాఫ్ బాల కోటేశ్వరరావు, పొనుగుపాడు,
ఫిరంగిపురం(మం), గుంటూరు.

పేరు: బి. పరశురాం
చదువు: 10వ తరగతి
వయస్సు: 14 సం॥
స్కూలు: నేషనల్ హై స్కూల్
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు: చదవడం, పాటలు పాడటం
చిరునామా: బి. పరశురాం
సన్నాఫ్: నిరంజన్,
తాడూర్, నాగర్ కర్నూల్.